
సమాజహితం

WWW.SAMAJAHITHAM.COM | PRGI : T/TG/2026/0819/5664/1384

సంపుటి: 01 సంచిక: 11 | సమాజహితం - తెలుగు దినపత్రిక | ఎడిటర్: హరీష్ ఆచార్య | మంగళవారం 17-11-2026 | పేజీలు: 06 | వెల: రూ.2.00





హైదరాబాద్‌పై..

చలి పంజా

2వ పేజీలో...

- తెలంగాణలో ఒక్కసారిగా పెరిగిన చలి తీవ్రత
- సిర్పూర్‌లో 11.4 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదు
- ఉత్తరాది నుంచి వీస్తున్న పొడి గాలులే కారణం
- హైదరాబాద్‌లో 10 రోజుల పాటు ఇదే పరిస్థితి అంచనా

హైదరాబాద్: తెలంగాణలో చలి తీవ్రత ఒక్కసారిగా పెరిగింది. ఉత్తర, ఈశాన్య దిశల నుంచి వీస్తున్న పొడి గాలుల ప్రభావంతో పలు ప్రాంతాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువగా నమోదయ్యాయి. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్ (యు)లో అత్యల్పంగా 11.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు కాగా, హైదరాబాద్‌లోని కొన్ని ప్రాంతాల్లో 13.4 డిగ్రీలుగా నమోదైంది.

బంగాళాఖాతంలో 'అక్వాన్' తుపాను..

ఏపీ, తెలంగాణలకు భారీ వర్ష సూచన



- బంగాళాఖాతంలో బలపడిన అల్పపీడనం
- 'అక్వాన్' తుపానుగా మారే అవకాశం
- ఆంధ్రప్రదేశ్ తీరానికి తుపాను ముందస్తు హెచ్చరిక
- నవంబర్ 20, 21 తేదీల్లో తెలంగాణ తూర్పు జిల్లాలకు భారీ వర్ష సూచన
- ఉత్తర కోస్తాంధ్రలో అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం
- మత్స్యకారులు వెంటనే తీరానికి తిరిగి రావాలని అధికారులు ఆదేశం



హైదరాబాద్: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వేగంగా బలపడి 'అక్వాన్' తుపానుగా మారనుందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ప్రకటించింది. ఈ తుఫాను ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో రాబోయే రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేసింది. దీంతో రెండు రాష్ట్రాల అధికార యంత్రాంగాలు అప్రమత్తమయ్యాయి. ఆగ్నేయ, నైరుతి బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన ఈ అల్పపీడనం, నవంబర్ 15 సాయంత్రం 5:30 గంటల సమయానికి విశాఖపట్నానికి దక్షిణ-ఆగ్నేయంగా 920 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇదివాయవ్య దిశగాకదులుతూ నవంబర్16 సాయంత్రానికల్లా తుపానుగా, నవంబర్ 17 సాయంత్రం నాటికి తీవ్ర తుపానుగా మారనుందని ఐఎండీ అంచనా వేసింది.



2వ పేజీలో...



ఓటర్లకు ఈసీ..

భారీ ఊరట

2వ పేజీలో...

ఫామ్-6 దాఖలు చేస్తే కేసులు పెట్టరు

న్యూఢిల్లీ: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో పేర్లు గల్లంతైన పాత ఓటర్లకు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) భారీ ఊరటనిచ్చింది. గతంలో ఓటర్లుగా నమోదై ఉండి, ముసాయిదా జాబితాలో పేరు కనిపించకపోవడంతో తిరిగి నమోదు కోసం ఫామ్ 6 దాఖలు చేసినంత మాత్రాన ఎలాంటి విచారణ ఉండదని సుప్రీంకోర్టుకు స్పష్టం చేసింది. గతంలో ఓటర్లుగా నమోదైనవారు ఫామ్ 6 సమర్పిస్తే ప్రజాప్రాతినిధ్య చట్టం-1950లోని సెక్షన్ 31 కింద చర్యలు తీసుకుంటారనే ఆందోళనలు వ్యక్తమయ్యాయని ఈసీ తెలిపింది. అయితే, వారు మరే ఇతర లోక్‌సభ లేదా అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటర్లుగా నమోదు కాకూడదని, దరఖాస్తులోని ప్రకటన చట్టబద్ధంగా ఉండాలనే షరతు విధించింది.



తిరుమలలో భారీగా పెరిగిన..

భక్తుల రద్దీ

- సర్వదర్శనానికి 15 నుంచి 18 గంటల సమయం
- 31 కంపార్ట్‌మెంట్లలో స్వామివారి దర్శనం కోసం వేచి ఉన్న భక్తులు
- నిన్న రూ. 4.95 కోట్లుగా నమోదైన శ్రీవారి హుండీ ఆదాయం
- ఆదివారం శ్రీవారిని దర్శించుకున్న 82,173 మంది భక్తులు

తిరుమల: తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. సోమవారం ఉదయం నాటికి వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని 31 కంపార్ట్‌మెంట్లు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ప్రస్తుతం క్షేత్రంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. సర్వదర్శనం టోకెన్లు లేని భక్తులకు స్వామివారి దర్శనం కోసం సుమారు 15 నుంచి 18గంటల సమయం పడుతోందని టీటీడీఅధికారులు వెల్లడించారు. వారాంతం కావడంతో భక్తులు తిరుమలకు పెద్ద ఎత్తున చేరుకున్నారు. నిన్న ఒక్కరోజే 82,173 మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా, వీరిలో 27,058 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు హుండీలో సమర్పించిన కానుకల ద్వారా రూ. 4.95 కోట్ల ఆదాయం సమకూరింది. అదేవిధంగా, ఆదివారం నాడు 4.21 లక్షల లడ్డూలను విక్రయించగా, 2.59 లక్షల మంది భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగినట్లు అధికారులు తెలిపారు.

హిందీ మాట్లాడని రామోజీరావు వద్ద అంత సమాచారం ఎలా ఉందో నాకు అర్థం కాలేదు: అమిత్ షా



అమరావతి,: మీడియా రంగంలో నైతిక విలువలతో కూడిన జర్నలిజానికి రామోజీరావు తిరుగులేని ప్రతీకగా నిలిచారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా కొనియాడారు. ఆయన కేవలం ఒక వ్యక్తి మాత్రమే కాదని, తన జీవితకాలంలోనే సమాజానికి మార్గదర్శనం చేసే ఒక మహోన్నత వ్యవస్థగా ఎదిగారని ప్రశంసించారు. రామోజీ గ్రూప్ వ్యవస్థాపకులు రామోజీరావు 90వ జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన విశిష్ట కార్యక్రమంలో వివిధ రంగాల్లో నిష్ణాతులైన ప్రతిభావంతులకు 'రామోజీరావు ఎక్సలెన్స్ అవార్డుల'ను ప్రదానం చేశారు.

నేడు ఢిల్లీకి సీఎం చంద్రబాబు

అధికారిక షెడ్యూల్ ఖరారు..

అమరావతి, నవంబర్ 16: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నవంబర్ 17న ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారు. ఈ మేరకు ఆయన పర్యటనకు సంబంధించిన అధికారిక షెడ్యూల్ ఖరారైంది. మంగళవారం ఉదయం ఉండవల్లిలోని తన నివాసం నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరనున్న సీఎం.. విజయవాడ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి పయనమవుతారు. నేడు ఉదయం 9:15 గంటలకు గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఉండవల్లి నివాసం నుంచి విజయవాడ విమానాశ్రయానికి సీఎం చంద్రబాబు బయలుదేరుతారు.





ఏపీలో రెండో విడత పంచాయతీ..

ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

- నవంబర్ 29న పోలింగ్, అదే రోజు ఓట్ల లెక్కింపు
- ఈ నెల 18 నుంచి 20 వరకు నామినేషన్ల స్వీకరణ
- రెండో దశలో 4,960 సర్పంచ్, 49,224 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు
- మొత్తం మూడు విడతల్లో రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ ఎన్నికల నిర్వహణ

అమరావతి,: ఏపీలో గ్రామ పంచాయతీ ఎన్నికల రెండో విడతకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) ఈరోజు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ షెడ్యూల్ ప్రకారం నవంబర్ 29న పోలింగ్ జరగనుంది. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఈ నెల 18వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. నవంబర్ 21న ఉదయం 8 గంటల నుంచి నామినేషన్ల పరిశీలన ఉంటుంది.

వింటర్ సెషన్‌లో డీలిమిటేషన్..

డిసెంబర్ మొదటివారంలో..

పార్లమెంట్ సమావేశాలు



2వ పేజీలో...

న్యూఢిల్లీ, : పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబర్ తొలివారంలో ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఈ సమావేశాల్లోనే నియోజకవర్గాల పునర్విభజన(డీలిమిటేషన్), మహిళా కోటా బిల్లులను ఆమోదింపజేసుకోవాలని కేంద్రం కసరత్తు చేస్తున్నది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)పై రాజకీయ వాతావరణం రోజురోజుకూ వేడెక్కుతున్నది. ఈ నేపథ్యంలోపార్లమెంట్ సమావేశాలు వాడీవేడిగా సాగే అవకాశముంది. ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ స్థానాలను నియోజకవర్గాల పునర్విభజన ద్వారా గరిష్ఠంగా 850కు పెంచాలని రాజ్యాంగ సవరణ బిల్లు ప్రతిపాదిస్తున్నది. ఈ బిల్లు ఆమోదం ద్వారా 2029 సార్వత్రిక ఎన్నికలకు ముందే పార్లమెంట్, శాసనసభల్లో మహిళలు 33 శాతం రిజర్వేషన్లు అమలుచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నది.



హైదరాబాద్ జేఎన్‌టీయూలో విషాదం..

హాస్టల్ భవనంపై నుంచి దూకి విద్యార్థి ఆత్మహత్య

- హైదరాబాద్ జేఎన్‌టీయూలో బీటెక్ విద్యార్థి ఆత్మహత్య
- హాస్టల్ భవనం నాలుగో అంతస్తు నుంచి దూకి బలవన్మరణం
- పరీక్షలో ఫెయిల్ కావడంతోనే మనస్తాపం చెందినట్లు అనుమానం
- మృతుడు ఖమ్మం జిల్లా వాసి విక్రమ్ బాబుగా గుర్తింపు
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న కేపీహెచ్‌బీ పోలీసులు

హైదరాబాద్ : హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ (జేఎన్‌టీయూ) క్యాంపస్‌లో విషాదం చోటుచేసుకుంది. 2వ పేజీలో...

డిసెంబర్ మొదటివారంలో పార్లమెంట్ సమావేశాలు



బిల్లులు గట్టెక్కేనా?: ప్రభుత్వంలోని కీలక వర్గాలతో చర్చించిన తర్వాత డిసెంబర్ మొదటి వారంలో సమావేశాలు నిర్వహించే అవకాశం ఉన్నదని సంబంధిత వర్గాలు పీటీఐకి తెలిపాయి. అయితే ఈ కీలక బిల్లులు ఆమోదింపజేయడానికి అవసరమైన మెజారిటీ సాధించడం మోదీ సర్కార్‌కు సవాల్‌గా మారనుంది. రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదానికి లోక్‌సభలో మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం. ప్రస్తుత 543 స్థానాల్లో కనీసం 361 మంది సభ్యుల మద్దతు ఉండాలి. ప్రస్తుతం 3 స్థానాలు ఖాళీగా ఉండటంతో సభ్యుల సంఖ్య 540గా ఉన్నది. అధికార ఎన్డీయే కూటమికి 320 మంది సభ్యుల బలం మాత్రమే ఉన్నది. దీంతో బిల్లు గట్టెక్కాలంటే విపక్షాల మద్దతు తప్పనిసరి. మరోవైపు, సర్‌కు వ్యతిరేకంగా ఉద్యమాన్ని ఉధృతం చేసిన విపక్షాలు.. ప్రధాన ఎన్నికల కమిషన్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ నిరసనలు పార్లమెంట్‌లో కొనసాగే అవకాశం ఉన్నది. దీంతో శీతాకాల సమావేశాలు మరోసారి గందరగోళంగా మారే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. సభ సజావుగా సాగితేనే రాజ్యాంగ బిల్లుపై చర్చ, ఓటింగ్ సాధ్యమవుతుందని అధికార కూటమికి చెందిన ఓ ఎంపీ అభిప్రాయపడ్డారు. అయితే బిల్లుకు అవసరమైన మద్దతు లభిస్తుందనే నమ్మకంతో ప్రభుత్వం ఉన్నది. ఈ బిల్లు 15-18 ఓట్ల ఆధిక్యంతో గట్టెక్కుతుందని ప్రభుత్వ

మొదటిపేజీ తరువాయి...

వర్గాలు అంచనా వేస్తున్నట్టు తెలిసింది.

ప్రొరోగ్ చేయకుండా..: ఇదిలా ఉండగా, వర్షాకాల సమావేశాలు అధికారికంగా ప్రొరోగ్ చేయకుండా ప్రభుత్వం కొనసాగించడం కూడా తాజా సమావేశాల తేదీలపై ఊహాగానాలకు తెరలేపింది. ఆగస్టు 13న వర్షాకాల సమావేశాలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. అయితే వాటిని అధికారికంగా ముగించకపోవడంతో ఇప్పటికి 94 రోజులు గడిచాయి. 2008 నమోదైన 87 రోజుల రికార్డును ఇది అధిగమించింది. ఈ విధానం ద్వారా అవసరమైతే ప్రస్తుత సమావేశాలనే పొడిగించి లేదా ప్రత్యేకంగా సమావేశమై రాజ్యాంగ సవరణ బిల్లును తక్కువ సమయంలోనే చేపట్టే అవకాశం ఉంటుంది. ఇప్పటికే కొనసాగుతున్న సమావేశాలను పొడిగించాలంటే కనీసం రెండు రోజుల ముందుగా నోటీసు ఇవ్వాలి. కొత్త సమావేశాలను ఏర్పాటు చేయాలంటే కనీసం 14 రోజుల ముందుగా నోటీసు అవసరం.

50 శాతం చొప్పున పెంపు!: ముఖ్యంగా డీలిమిటేషన్‌పై దక్షిణాది రాష్ట్రాల నుంచి వ్యక్తమవుతున్న ఆందోళనలను తగ్గించేందుకు కేంద్రం ఓ ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్టు తెలుస్తున్నది. ఇందులో భాగంగా అన్ని రాష్ట్రాల్లో లోక్‌సభ స్థానాలను 50 శాతం చొప్పున పెంచాలని యోచిస్తున్నది. అదే సమయంలో 1971 జనాభా లెక్కల ఆధారంగా రాష్ట్రాల మధ్య ప్రస్తుతం ఉన్న స్థానాల నిష్పత్తిని కొనసాగించే ఫార్ములాను కూడా పరిశీలిస్తున్నట్టు సమాచారం. అయితే దీనిపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. ఈ ఏడాది ఏప్రిల్ 17న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఈ రాజ్యాంగసవరణ బిల్లునుప్రవేశపెట్టినప్పటికీ అవసరమైన మెజారిటీ లభించకపోవడంతో బిల్లు ఆమోదం పొందలేదు. దీంతో శీతాకాల సమావేశాల్లో ఈ బిల్లు భవితవ్యం కేంద్ర ప్రభుత్వానికి కీలక రాజకీయ , శాసనపరమైన పరీక్షగా మారనుంది. కాగా, సభ నిరవధికంగా వాయిదా పడిన తర్వాత ఎన్ని రోజుల్లో ప్రొరోగ్ చేయాలనే దానిపై రాజ్యాంగంలో నిర్దిష్ట గడువు విధించలేదు.

బంగాళాఖాతంలో 'అక్వాన్' తుపాను..



ఆ తర్వాత మరింత బలపడి నవంబర్ 19 నాటికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అతి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని తెలిపింది. ఈ సమయంలో గంటకు 120-130 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, గరిష్ఠంగా గాలి వేగం 145 కిలోమీటర్లకు చేరవచ్చని పేర్కొంది.

ఏపీ, ఒడిశా తీరాలకు ముందస్తు హెచ్చరిక: తుపాను ఆంధ్రప్రదేశ్ తీరం వైపు కదులుతున్న నేపథ్యంలో, ఏపీతో పాటు సమీపంలోని దక్షిణ ఒడిశా తీర ప్రాంతాలకు ఐఎండీ ముందస్తు హెచ్చరిక జారీ చేసింది. తుపాను తీరం దాటే ప్రదేశం, దాని కచ్చితమైన తీవ్రతపై రాబోయే ఒకటి, రెండు రోజుల్లో మరింత స్పష్టత వస్తుందని అధికారులు తెలిపారు. ప్రస్తుత నమూనాల ప్రకారం, ఇది ఆంధ్రప్రదేశ్ తీరం వైపే పయనించే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

తెలంగాణపై వర్షాల ప్రభావం: తుపాను ఆంధ్రప్రదేశ్ తీరాన్ని సమీపించిన తర్వాత దాని ప్రభావంతో తెలంగాణలోనూ భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.

మొదటిపేజీ తరువాయి...

ముఖ్యంగా నవంబర్ 20, 21 తేదీల్లో తూర్పు తెలంగాణ జిల్లాలైన ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట, నల్గొండ, నాగర్‌కర్నూల్, ములుగు జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ సమయంలో ఉరుములు, మెరుపులతో పాటు ఈదురు గాలులు వీయవచ్చని సూచించింది. హైదరాబాద్ సహా రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో నవంబర్ 21, 22 తేదీల్లో తేలికపాటి నుంచి మోస్తరు జల్లులు పడతాయని అంచనా వేస్తున్నారు. కోస్తాంధ్రకు కుండపోత ముప్పు: కోస్తాంధ్రలో నవంబర్ 18 నుంచి వర్షాలు ప్రారంభమై, 19, 20 తేదీల్లో తీవ్రరూపం దాల్చనున్నాయి. ముఖ్యంగా ఉత్తర కోస్తాంధ్రలో అనేక చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు (21 సెం.మీ. లేదా అంతకంటే ఎక్కువ) కురిసే ప్రమాదం ఉందని ఐఎండీ హెచ్చరించింది. ఒడిశాలో కూడా నవంబర్ 19 నుంచి 21 మధ్య భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉంది. ఈ సీజన్‌లో బంగాళాఖాతంలో ఏర్పడుతున్న మూడో తుపాను ఇది. దీనికి ఇరాన్ సూచించిన 'అక్వాన్' అని పేరు పెట్టారు. సముద్రం అల్లకల్లోలంగా మారనున్నందున మత్స్యకారులు వెంటనే తీరానికి తిరిగి రావాలని, ఎవరూ వేటకు వెళ్లవద్దని అధికారులు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. కోతకు వచ్చిన పంటలను కాపాడుకోవాలని తూర్పు తెలంగాణ, కోస్తాంధ్ర రైతులను అప్రమత్తం చేశారు. తుపాను గమనం, తీవ్రతపై ఎప్పటికప్పుడు వెలువడే అధికారిక సమాచారాన్ని ప్రజలు గమనిస్తూ ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

భారత్ సమ్మిట్ వివాదం..

డీజీపీ సీవీ ఆనంద్‌ను కలిసిన బీజేపీ నేతలు



హైదరాబాద్, నవంబరు 16 : తెలంగాణ రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్‌ను బీజేపీ నేతలు సోమవారం కలిశారు. డీజీపీని కలిసి భారత్ సమ్మిట్‌లో దేశానికి వ్యతిరేకంగా మాట్లాడిన వారిపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు మాట్లాడారు. భారత్ సమ్మిట్‌లో విదేశీయులు భారత రాజకీయాలపై చేసిన వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ నిర్వహించింది భారత్ సమ్మిట్ కాదని.. యాంటీ భారత్ సమ్మిట్ సంచలన ఆరోపణలు చేశారు. ఖీశీతీవఅస్త్రఅవతీం ూూషికింద ఈ కేసులు నమోదు చేయాలని డీజీపీని కోరారు.

న్యాయపోరాటం చేస్తాం..: సమ్మతి భారత్ ఫౌండేషన్, ప్రోగ్రెసివ్ ఇంటర్నేషనల్‌పై చర్యలు తీసుకోవాలని బీజేపీ నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ సదస్సు నిర్వహణలో తెలంగాణ ప్రభుత్వ పాత్రపై కూడా విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి రాహుల్ గాంధీ ప్రధాన ప్రేరకుడని అన్నారు. విదేశీయుల పర్యటన ఉద్దేశంపై అనుమానాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. భారత్ వ్యతిరేక కార్యకలాపాల సమాచారం చివరి నిమిషంలో కేంద్ర ప్రభుత్వానికి తెలిసిందని అన్నారు. ఈ క్రమంలోనే 115 మందికి విమాన ప్రయాణాలను రద్దు చేశారని తెలిపారు. వారిపై చర్యలు తీసుకోకపోతే న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు.

భారతదేశంపై అనుచిత వ్యాఖ్యలు చేశారు..: భారతదేశం గడ్డమీద మనల్ని ప్రపంచం ముందు అవమానించడానికి ప్రయత్నించారని.. ఇది చాలా అభ్యంతకరమని బీజేపీ నేతలు ధ్వజమెత్తారు. సెక్షన్ 22 కింద వారిపై కేసు పెట్టాలని డీజీపీని కోరారు. సమృద్ధి ఫారెన్ ఫౌండేషన్‌పై కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. నేరం చేయడానికి విదేశీ నేతలను ప్రోత్సహించారని, అలాంటి ఆర్గనైజర్స్‌పై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. న్యాయ సలహాలు తీసుకొని వారిపై చర్యలు తీసుకుంటామని డీజీపీ చెప్పారని అన్నారు. ఇటలీలో ప్రతిపక్ష పార్టీలో ఉన్న నాలుగు పార్టీల వ్యక్తులు భారతదేశంపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ధ్వజమెత్తారు. డీజీపీ నిర్ణయం తర్వాత బీజేపీ తదుపరి ప్రణాళికలు ప్రకటిస్తామని స్పష్టం చేశారు. సదస్సు పేరుతో దేశంలోకి విదేశీ నేతలను తీసుకువచ్చి ఇలా ఎందుకు మాట్లాడించారని బీజేపీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

2028 జూన్ 2 నాటికి కోహెడ మార్కెట్

హైదరాబాద్,: గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రజల అవసరాలు, రైతులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న కోహెడ ఇంటిగ్రేటెడ్ ఫ్రూట్ మార్కెట్ నిర్మాణ పనులు వేగవంతమయ్యాయి. హైదరాబాద్ శివారులోని రంగారెడ్డి జిల్లా కోహెడలో ఔటర్ రింగ్ రోడ్డుకు ఆనుకుని దాదాపు 239 ఎకరాల విశాలమైన స్థలంలో ఈ మార్కెట్‌ను ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. ఆసియాలోనే అత్యంత ఆధునిక ప్రమా?కలతో కూడిన పండ్ల మార్కెట్‌గా దీనిని తీర్చిదిద్దుతున్నారు.తాజాగా ఈ ప్రాజెక్ట్ పురోగతిపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంబంధిత అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని సమీచించిన ఆయన, నిర్మాణ పనులకు సంబంధించి స్పష్టమైన గడువులను నిర్దేశించారు. ఈ మెగా ప్రాజెక్ట్‌కు సంబంధించిన మొదటి దశ పనులను 2027 మార్చి నాటికి పూర్తి చేయాలని, అలాగే 2028 జూన్ 2 నాటికి మొత్తం ప్రాజెక్ట్‌ను పూర్తిగా అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ నాణ్యతలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని, ఒకవేళ పనుల్లో జాప్యం జరిగితే కాంట్రాక్ట్ సంస్థలపై కఠిన చర్యలు తీసుకునేలా నిబంధనలను సవరించాలని సూచించారు. అంతేకాకుండా, ఈ పనులను నిరంతరం పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారిని కూడా ప్రభుత్వం నియమించింది.కొత్తపేట గడ్డిఅన్నారం మార్కెట్ స్థానంలో ప్రత్యామ్నాయంగా వస్తున్న ఈ కోహెడ మార్కెట్‌ను ఫ్రాన్స్‌లోని ప్రముఖ రంగిస్ మార్కెట్ తరహాలో అత్యున్నత వసతులతో డిజైన్ చేస్తున్నారు. పండ్ల నిల్వ కోసం అత్యాధునిక కోల్డ్ స్టోరేజ్ యూనిట్లు, భారీగా విక్రయాలు జరిపేందుకు వీలుగా ట్రేడింగ్ హాళ్లు, దేశీయ, అంతర్జాతీయ రవాణాకు అనుకూలమైన రోడ్డు కనెక్టివిటీ వంటి సమగ్ర మౌలిక సదుపాయాలు ఇందులో కల్పిస్తున్నారు.ఈ మార్కెట్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే తెలంగాణ రైతులు తమ ఉత్పత్తులను దేశ విదేశాలకు ఎగుమతి చేసుకునేందుకు గొప్ప వేదిక లభిస్తుందని ప్రభుత్వం ఆశిస్తోంది. ప్రాజెక్ట్ సకాలంలో పూర్తయ్యేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడంతో రైతులు, వ్యాపారుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

రాజంపేట పాత బస్టాండ్ మసీదు సమీపంలో పేలిన విద్యుత్ ట్రాన్స్ఫార్మ్...



రాజంపేట: రాజంపేట పాత బస్టాండ్ మసీదు సమీపంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పేలిన ఘటనకు సంబంధించి ప్రస్తుతం ప్రధాన వార్తా మాధ్యమాలలో లేదా అధికారిక నివేదికలలో ఎటువంటి నిర్దిష్ట వివరాలు అందుబాటులో లేవు. ఇది చాలా స్థానికంగా లేదా ఇప్పుడే జరిగిన సంఘటన కావడం వల్ల ఇంకా ఆన్‌లైన్ వార్తల్లో నమోదు కాకపోవచ్చు.మీరు ఈ సంఘటన గురించి వార్తను రాయడానికి లేదా వివరాలు తెలుసుకోవడానికి ప్రయత్నిస్తుంటే, ఈ విద్యుత్ అంతరాయం ఉ ఫిర్యాదు. ట్రాన్స్‌ఫార్మర్ పేలుడు వల్ల ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయే అవకాశం ఉంది. తక్షణ మరమ్మతుల కోసం ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ టోల్-ఫ్రీ నంబర్ 1912 కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చు.అగ్నిప్రమాద నివారణ. మంటలు వ్యాపించే ప్రమాదం ఉంటే వెంటనే అగ్నిమాపక శాఖ (101) లేదా అత్యవసర సేవల కోసం డయల్ 112 కు సమాచారం అందించాలి.స్థానిక వార్తలు. ఈ ఘటనకు సంబంధించిన తాజా అప్‌డేట్‌ల కోసం ఈనాడు కడప/అన్నమయ్య జిల్లా వార్తలు లేదా సాక్షి స్థానిక వార్తలను పరిశీలించవచ్చు.

నేడు ఢిల్లీకి సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి...

తన నివాసం వద్ద ఉన్న హెలిప్యాడ్ నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 9:25 గంటలకు విజయవాడ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు.

అక్కడి నుంచి ఉదయం 9:30 గంటలకు ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరుతారు. ఉదయం 11:30 గంటలకు ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకోనున్నారు. అనంతరం 11:40 గంటలకు రోడ్డు మార్గాన బయలుదేరి మధ్యాహ్నం 12:10 గంటల కల్లా ఢిల్లీలోని 1 జన్‌పథ్‌కు చేరుకుంటారు. ఢిల్లీ పర్యటన ముగించుకుని అదే రోజు సాయంత్రం తిరుగు ప్రయాణం కానున్నారు సీఎం చంద్రబాబు. సాయంత్రం 6:50 గంటలకు 1 జన్‌పథ్ నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి రాత్రి 7:20 గంటలకు ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకుంటారు. రాత్రి 7:30 గంటలకు విమానంలో బయలుదేరి, రాత్రి 9:30 గంటలకు విజయవాడ ఎయిర్ పోర్టుకు చేరుకోనున్నారు. కాగా, ఈ పర్యటనలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించే అవకాశం కనిపిస్తోంది.

ఏపీలో రెండో విడత పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

మొదటిపేజీ తరువాయి...



తిరస్కరణకు గురైన అభ్యర్థులు 22వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు అప్పీల్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. ఈ అప్పీళ్లపై 23న విచారణ జరిపి తుది నిర్ణయం తీసుకుంటారు. నామినేషన్ల ఉపసంహరణకు నవంబర్ 24 మధ్యాహ్నం 3 గంటల వరకు గడువు విధించారు. అదే రోజు అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తారు. నవంబర్ 29న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహిస్తారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి, అదే రోజు ఫలితాలను వెల్లడిస్తారు. గెలిచిన అభ్యర్థులతో ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహిస్తారు. ఏవైనా కారణాలతో పోలింగ్ నిలిచిపోతే, అవసరమైన చోట నవంబర్ 30న రీ-పోలింగ్ జరుపుతారు. రెండో విడతలో భాగంగా రాష్ట్రంలో 4,960 సర్పంచ్ పదవులకు, 49,224 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. తొలి విడత పోలింగ్ నవంబర్ 26న, మూడో విడత డిసెంబర్ 2న జరగనుంది. ఈ మూడు దశల్లో కలిపి మొత్తం 13,167 సర్పంచ్, 1.32 లక్షలకు పైగా వార్డు సభ్యుల స్థానాలను భర్తీ చేయనున్నారు.

ఓటర్లకు ఈసీ భారీ ఊరట..

మొదటిపేజీ తరువాయి...

ఈ స్పష్టతను స్థానిక భాషల్లోనూ విస్తృతంగా ప్రచారం చేయాలని రాష్ట్రాల ఎన్నికల అధికారులను కోరింది. సర్ కు గైర్హాజరు, వలస వెళ్లిన, మరణించిన, నకిలీ ఓటర్లుగా గుర్తించిన జాబితాలోని అర్హులను తిరిగి చేర్చాలని సుప్రీంకోర్టు చేసిన సూచననూ పరిగణనలోకి తీసుకున్నట్లు తెలిపింది. నవంబర్ 6న రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన ఎన్నికలఅధికారులకు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. ఓటర్లు తమ నివాస ప్రాంతానికి సంబంధించిన ఈఆర్ వో, ఏఈఆర్ వో లేదా బీఎల్‌వోకు ఎన్యుమరేషన్‌ఫామ్ సమర్పించవచ్చు. గతంలో ఫామ్ ఇవ్వకపోవడానికి గల కారణాన్ని అనుబంధం-బీలో పేర్కొనాలి. స్వయంగా లేదా కుటుంబ సభ్యుల ద్వారా దీనిని అందించవచ్చు. ఈసీఐనెట్ లో ఈ-సైన్‌తో ఆన్‌లైన్ సమర్పణకూ అవకాశం కల్పించింది. అదేసమయంలో డూప్లికేట్‌నమోదులు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఈసీ ఆదేశించింది. ఎన్నికల ప్రక్రియ పారదర్శకతను కాపాడటం తమ రాజ్యాంగబద్ధ బాధ్యతని పేర్కొంది. ఎస్ఐఆర్ చట్టబద్ధమైన ప్రక్రియేనని, కమిషన్ ముగ్గురు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారని గతంలోనే సుప్రీంకోర్టుకు తెలిపింది. ఫామ్ 6 లో ఎలాంటి మార్పులు చేయలేదని కూడా స్పష్టం చేసింది.

హైదరాబాద్‌పై చలి పంజా..

మొదటిపేజీ తరువాయి...



ఆసిఫాబాద్ జిల్లాలోని ఇతర ప్రాంతాల్లోనూ చలి ప్రభావం అధికంగా ఉంది. తిర్యానిలో 12, కెరమెరిలో 13.3, వాంకిడిలో 13.7, జైనూర్, కాగజ్‌నగర్, రెబ్బెనలో 14.9 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కాప్రా, చార్మినార్‌లో 13.4 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత రికార్డయింది. పటాన్‌చెరులో 13.8, అమీర్‌పేట, శేరిలింగంపల్లిలో 14.1 డిగ్రీలు నమోదయ్యాయి. నగరంలో సాధారణం కంటే 4 నుంచి 5 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు తక్కువగా ఉన్నాయని, జీహెచ్ఎంసీ పరిధిలో మరో 10 రోజుల పాటు ఇదే తరహా వాతావరణం కొనసాగవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. పొడి వాతావరణం మరికొన్ని రోజులు కొనసాగనుండగా, ఉదయం వేళల్లో పొగమంచు కమ్మేస్తుండటంతో ప్రయాణాలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఎంజీబీఎస్, జేబీఎస్ వంటి ప్రధాన బస్ స్టేషన్లలో ఉదయం ప్రయాణికుల రద్దీ తగ్గింది. చలి తీవ్రత దృష్ట్యా పిల్లలు, వృద్ధులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. బంగాళాఖాతంలో ఏర్పడనున్న వాతావరణ మార్పుల వల్ల ఈ నెల 20 తర్వాత రాష్ట్రంలో వర్షాలు కురిసి, చలి తీవ్రత తగ్గే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.

హైదరాబాద్ జేఎన్‌టీయూలో విషాదం..

మొదటిపేజీ తరువాయి...

ఓ బీటెక్ విద్యార్థి హాస్టల్ భవనంపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. కూకట్‌పల్లిలోని గౌతమ్ బాయ్స్ హాస్టల్‌లో నిన్న అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడిని ఖమ్మం జిల్లాకు చెందిన విక్రమ్ బాబు (19)గా గుర్తించారు. ఇతను జేఎన్‌టీయూలో మెకానికల్ ఇంజినీరింగ్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. ఇటీవల విడుదలైన సెమిస్టర్ పరీక్ష ఫలితాల్లో ఫెయిల్ కావడంతో తీవ్ర మనస్తాపానికి గురైనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే అర్ధరాత్రి హాస్టల్ భవనం నాలుగో అంతస్తుపై నుంచి కిందకు దూకి బలవన్మరణానికి పాల్పడ్డాడు. తీవ్ర గాయాలపాలైన విక్రమ్ బాబు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. హాస్టల్ అధికారులు వెంటనే కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, మృతదేహాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసుకుని, ఘటనకు దారితీసిన పూర్తి కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. విద్యార్థి మృతితో క్యాంపస్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి.

సంపాదకీయం

అమెరికా నిజంగానే దివాళా తీస్తుందా?

మొదటి నుంచీ ఎలాన్ మస్క్‌కి ఒక ప్రత్యేకత ఉంది. ఇతరులు భవిష్యత్తు గురించి ఆలోచిస్తున్నప్పుడు.. తాను ఆ భవిష్యత్తును తయారు చేయాలని ప్రయత్నిస్తుంటారు. ఎలక్ట్రిక్ కార్ల నుంచి అంతరిక్ష ప్రయాణం వరకు ఆయన చేసిన ప్రయోగాలు అందుకు ఉదాహరణ. అందుకే అమెరికా ఆర్థిక భవిష్యత్తుపై ఆయన చేసిన హెచ్చరికను కూడా మార్కెట్లు, టెక్ ప్రపంచం, పెట్టుబడిదారులు ఆసక్తిగా గమనిస్తున్నాయి. " అమెరికా దివాళా తీసే అవకాసం ఉంది" అని చెప్పినప్పుడు అది సాధారణ కామెంట్‌గా మిగలలేదు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వర్గాల్లో చర్చ మొదలైంది.మస్క్ చెప్పింది నిజంగా అమెరికా రేపే దివాళా తీస్తుందన్న హెచ్చరికేనా? లేక భారీగా పెరుగుతున్న అప్పులు, వడ్డీ భారం, బడ్జెట్ లోటు గురించి ఆయన చెబుతున్న అసలు సమస్యను మనం మరో కోణంలో చూడాలనా? అమెరికా జాతీయ రుణం గురించి మాట్లాడినప్పుడు మస్క్ ఈ తీవ్రమైన హెచ్చరిక చేశారు. ఏఐ రోబోటిక్స్ సాంకేతికతలు గనుక లేకపోతే అమెరికా ఆర్థికంగా తీవ్ర చిక్కుల్లో పడుతుందని, అప్పుల ఊబి నుంచి గట్టెక్కడానికి ఇవి తప్ప మరో మార్గం లేదని ఆయన స్పష్టం చేశారు.అయితే మస్క్ మాటల అంతరార్థం "అమెరికా దగ్గర రూపాయి (డాలర్) కూడా లేకుండా పోయింది" అని కాదు; పెరుగుతున్న అప్పుల వేగాన్ని దేశ ఆర్థిక వృద్ధి దాటలేకపోతే అసలు సమస్య మొదలవుతుందనేదే ఆయన ఆందోళన. అమెరికా ఇప్పటికే అప్పులపై చెల్లిస్తున్న వడ్డీ ఖర్చు రికార్డు స్థాయికి చేరడమే ఈ భయానికి ప్రధాన కారణం.అమెరికా జాతీయ రుణం ఇప్పటికే 40 ట్రిలియన్ డాలర్ల మార్కును దాటేసింది. ప్రస్తుతం అమలులో ఉన్న ఆర్థిక విధానాలు దీర్ఘకాలంలో స్థిరంగా కొనసాగలేవని, రుణం-జీడీపీ నిష్పత్తి భవిష్యత్తులో మరింత ప్రమాదకరంగా మారుతుందని అమెరికా ట్రెజరీ స్వయంగా అంగీకరించడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోందిఇక్కడ అసలు సమస్య అప్పు చేయడం మాత్రమే కాదు, దానిపై చెల్లిస్తున్న వడ్డీ భారం ఏటికేటా కొండలా పెరిగిపోవడం. ప్రస్తుతం అమెరికా ప్రభుత్వం కేవలం అప్పులపై వడ్డీ చెల్లించడానికే ఏడాదికి సుమారు 1 ట్రిలియన్ డాలర్లు ఖర్చు చేస్తోంది. అంటే ప్రభుత్వం సేకరించే ప్రతి ఐదు డాలర్ల ఆదాయంలో దాదాపు ఒక డాలర్ కేవలం వడ్డీలకే సరిపోతోంది. "అప్పు చేసి పప్పు కూడు తిన్నంత కాలం బాగానే ఉన్నా, అసలు కంటే వడ్డీయే ఎక్కువైనప్పుడు" అసలు కథ మొదలవుతుంది. అమెరికా విషయంలో సరిగ్గా ఇదే జరుగుతుండటంతో ఆర్థిక నిపుణులు కూడా తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఆమోదయోగ్యమైన 'రిజర్వ్ కరెన్సీ' అయిన డాలర్‌ను ముద్రించే అధికారం అమెరికాకు ఉంది. కాబట్టి దేశం పూర్తిగా దివాళా తీసి, మూతపడిపోతుందనే కోణంలో మస్క్ వ్యాఖ్యలను చూడలేం. కానీ, పెరుగుతున్న అప్పుల వల్ల వడ్డీ భారం పెరిగి, దానికోసం మరింత అప్పు చేయాల్సి రావడం, దానివల్ల మార్కెట్‌లో వడ్డీ రేట్లు మరింత పెరిగిపోవడం లాంటి 'డెట్ స్పైరల్' ఏర్పడే ప్రమాదం ఖచ్చితంగా ఉంది. దిగ్గజ ఆర్థికవేత్త రే డాలియో, జేపీ మోర్గాన్ సీఈఓ జేమీ డైమన్ వంటి వారు కూడా ఇదే రుణ విషవలయం గురించి అమెరికాను హెచ్చరించడం గమనార్హం.అప్పుల నుడిగుండం నుంచి బయటపడటానికి ఏ దేశానికైనా రెండే మార్గాలుంటాయి: ఒకటి ఖర్చులు తగ్గించుకోవడం, రెండు ఆర్థిక వ్యవస్థను వేగంగా పెంచడం. మస్క్ రెండవ మార్గాన్ని ఎంచుకున్నారు. రోబోటిక్స్ రంగాల వల్ల మానవ ఉత్పాదకత పదింతలు పెరిగితే, వస్తువులు, సేవల ఉత్పత్తి విపరీతంగా పెరుగుతుంది. తద్వారా ఆర్థిక వ్యవస్థ పరిమాణం పెరిగి, ప్రభుత్వానికి పన్నుల రూపంలో భారీ ఆదాయం వస్తుంది.ఫలితంగా అప్పు-జీడీపీ నిష్పత్తి తగ్గుతుందని మస్క్ భావిస్తున్నారు. ఆయన ఆలోచనలో రోబోట్ అనేది కేవలం ఒక యంత్రం కాదు, దేశ ఆర్థిక వ్యవస్థను పరుగులు తీగెత్తించే గ్రోత్ ఇంజిన్. అయితే, అంత త్వరగా అంతటి ఉత్పాదకతను సాధించగలదా లేదా అన్నది కాలమే నిర్ణయించాలి.అమెరికాలో పెద్ద ఆర్థిక సంక్షోభం తలెత్తితే అది వారి సొంత సమస్య మాత్రమే కాదని, గ్లోబల్ ఎకానమీలో భాగంగా భారత్‌పై కూడా దాని ప్రభావం ఖచ్చితంగా ఉంటుందని మనం గ్రహించాలి. అమెరికా బాండ్ యీల్డ్స్ పెరిగితే విదేశీ పెట్టుబడిదారులు భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న మార్కెట్ల నుంచి తమ డబ్బును ఉపసంహరించుకుని అమెరికా ఆస్తుల్లో పెట్టుబడి పెడతారు. దీనివల్ల భారత స్టాక్ మార్కెట్లలో హెచ్చుతగ్గులు రావడమే కాకుండా రూపాయి విలువ పడిపోయే అవకాశం ఉంది.డాలర్‌తో పోలిస్తే రూపాయి బలహీనపడితే మన దిగుమతుల ఖర్చు భారీగా పెరుగుతుంది. ముఖ్యంగా భారత్ అత్యధికంగా దిగుమతి చేసుకునే క్రూడ్ ఆయిల్ ధరలు పెరిగి, దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు రవాణా ఖర్చులు ప్రియమవుతాయి. రవాణా ఖర్చులు పెరిగితే నిత్యావసరాలు, కూరగాయల ధరలు పెరిగి హైదరాబాద్‌లో ఉండే ఒక సామాన్య కుటుంబం నెలవారీ బడ్జెట్‌పై నేరుగా ప్రభావం పడుతుంది. భారతీయ ఐటీ రంగానికి ఇది రెండు రకాల పరిణామాలను తెచ్చిపెట్టవచ్చు. ఒకవైపు అమెరికా కంపెనీలు ఖర్చులు తగ్గించుకోవడానికి ప్రాజెక్టులను కుదిస్తే ఐటీ అవుట్‌సోర్సింగ్‌పై ఒత్తిడి పెరుగుతుంది. మరోవైపు, తమ ఖర్చులను వేగంగా తగ్గించుకోవడానికి వారు ఆశ్రయిస్తే, మన ఐటీ కంపెనీలకు సరికొత్త అవకాశాలు తలుపు తడతాయిమొత్తానికి, మస్క్ చెప్పినట్లుగా అమెరికా వెంటనే దివాళా తీయకపోవచ్చు కానీ, పెరుగుతున్న అప్పులు మరియు వడ్డీ భారం నిజంగానే ఆ దేశానికి పెద్ద తలనొప్పిగా మారాయి. మస్క్ హెచ్చరికలో కొంత అతిశయోక్తి ఉన్నప్పటికీ, అమెరికా అప్పుల సమస్యను ప్రపంచం ఇక ఎంతమాత్రం నిర్లక్ష్యం చేయలేదనేది వచ్చి నిజం.అందుకే ఇప్పుడు ఆలోచించాల్సింది "అమెరికా దివాళా తీస్తుందా,లేదా?" అని కానే కాదు, పెరుగుతున్న అప్పుల భారం కంటే వేగంగా, అమెరికా తన ఆర్థిక వ్యవస్థను పరుగులు తీగెత్తించగలదా లేదా అనేదే! దీనికి కాలమే సమాధానం చెప్పాలి.

'ఫ్యూచర్' పనులు చకచకా..



రంగారెడ్డి : ప్రభుత్వం హైదరాబాద్ దక్షిణ భాగంలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో గ్లోబల్ సిటీ నిర్మించేందుకు మాస్టర్‌ప్లాన్ సిద్ధం చేసింది. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ (ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్) మాదిరిగానే ఫోర్త్ సిటీని నిర్మించనుంది.

ప్రపంచంలోని ప్రముఖ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ఆకర్శించేందుకు తగిన చర్యలు తీసుకుంటోంది. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0ను డిసెంబరులో ప్రపంచస్థాయి ప్రమాణాలతో నిర్వహించేందుకు సన్నద్ధమవుతోంది. ఇందులో భాగంగా ఫ్యూచర్‌సిటీ డెవల్‌పమెంట్ పరిధిలో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించింది. ప్రధానంగా రోడ్ నెట్ వర్క్‌పై ఫోకస్ పెట్టింది. ఫ్యూచర్ సిటీ మీదుగా ప్రభుత్వం అధునిక ఎక్స్‌ప్రెస్ వేను నిర్మిస్తోంది. అంతర్జాతీయ ప్రమాణాలతో రతన్‌టాటా గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అవుటర్‌రింగ్‌రోడ్డు ఎగ్జిట్-13నుంచి గ్లోబల్ సమ్మిట్ వేదిక వరకు ఈ రోడ్డును అందుబాటులోకి తీసుకురావాలన్న లక్ష్యంతో పనిచేస్తోంది. రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం రూ.4,621 కోట్ల మేరకు అంచనా వేసి పనులు ప్రారంభించింది. పలుచోట్ల రైతులు రోడ్డు నిర్మాణం కోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. రిత్విక్ ప్రాజెక్టు కాంట్రాక్టు పనులు దక్కించుకుంది. డిసెంబరులో నిర్వహించే గ్లోబల్ సమ్మిట్‌కు దేశ, విదేశాల పారిశ్రామికవేత్తల వాహనాలను ఓఆర్ఆర్ ఎగ్జిట్-13 నుంచి నేరుగా స్కిల్ యూనివర్సిటీ వరకు వచ్చేలా పనులు వేగవంతం చేస్తున్నారు. .

సాంప్రదాయ పద్ధతులతో పోలిస్తే, తక్కువ సమయంలో, కచ్చితత్వంతో కూడిన భౌగోళిక(జీయోస్పెషియల్)డేటాను డ్రోన్ సర్వే ద్వారా సేకరించేందుకు ఎఫ్‌సీడీఏ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఎఫ్‌సీడీఏ పరిధిలో యాచారం, ఆమన్‌గల్, మహేశ్వరం, కందుకూరు, కడ్తాల్ మండలాల పరిధిలో 71 గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాల్లో భవిష్యత్‌లో చేపట్టనున్న ప్రాజెక్టులపై డ్రోన్ సర్వే చేపడుతున్నారు. గ్రామాల వారీగా ఉన్న వనరులపై నివేదికలు సిద్ధం చేయనున్నారు. లింకు రోడ్ల అభివృద్ధి: ఫ్యూచర్‌సిటీలో అంతర్గత పారిశ్రామిక, ఐటీ, నివాస ప్రాంతాలను సిగ్నల్స్ రహిత జంక్షన్లతో పాటు జాతీయ, రాష్ట్ర రహదారులకు ఒకదానితో ఒకటి అనుసంధానం చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. బెంగళూరు జాతీయరహదారి-844, శ్రీశైలం జాతీయ రహదారి-765 నుంచి నాగార్జునసాగర్ రహదారికి అనుసంధానాన్ని మెరుగుపరిచేందుకు, కీలకమైన లింకురోడ్లును అభివృద్ధి చేసేందుకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసింది. ఎఫ్‌సీడీఏ పరిధిలోని లింకురోడ్ల విస్తరణ, అభివృద్ధితోపాటు కల్వర్టుల విస్తరణకు రూ.140కోట్లు విడుదల చేసింది.

ఏ రాష్ట్రానికి మైలేజ్..
తెలుగు రాష్ట్రాల్లో సమ్మిట్ కోలాహలం

హైదరాబాద్, : తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణల మధ్య పారిశ్రామిక పురోగతి, గ్లోబల్ పెట్టుబడుల సాధనలో సరికొత్త ఆరోగ్యకరమైన పోటీ వాతావరణం నెలకొంది. రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు దాదాపు ఒకే సమయంలో మెగా పెట్టుబడుల సదస్సులను నిర్వహిస్తుండటం కార్పొరేట్ రంగాన్ని ఆకర్షిస్తోంది. తెలంగాణలోని ఎనుముల రేవంత్ రెడ్డి సర్కార్ హైదరాబాద్‌లోని హైటెక్స్ వేదికగా ప్రసిద్ధ భారత్ సమ్మిట్ 2026 ను నిర్వహిస్తుండగా.. అటు ఆంధ్రప్రదేశ్‌లో నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నవంబర్ విశాఖపట్నం వేదికగా ప్రతిష్టాత్మక 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు ను ఎంతో వైభవంగా నిపుణులతో నిర్వహిస్తోంది. రెండు సదస్సుల లక్ష్యం ఒక్కటే?అంతర్జాతీయ పారిశ్రామిక దిగ్గజాలను ఆకట్టుకుని వేల కోట్ల రూపాయల పెట్టుబడులను తమ వైపు తిప్పుకోవడమే.ఒకే సమయంలో ఇరు రాష్ట్రాల్లో సమ్మిట్‌లు జరగనుండటంతో సహజంగానే మీడియా, కార్పొరేట్ వర్గాల్లో పోలికలు తీవ్రమయ్యాయి. ఆంధ్రప్రదేశ్ నిర్వహించే సీఐఐ భాగస్వామ్య సదస్సుకు కేంద్ర హోంమంత్రి పీయూష్ గోయల్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అంతర్జాతీయ బహుళజాతి కంపెనీల సీఈఓలు, దౌత్యవేత్తలు హాజరవుతున్నారు. సముద్ర తీర ప్రాంతం, డెస్టనీ సిటీ ఆధారంగా విశాఖను గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ హబ్‌గా ప్రతిపాదించి దాదాపు రూ. 11 లక్షల కోట్ల విలువైన అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోవడమే లక్ష్యంగా చంద్రబాబు సర్కార్ వ్యూహాలు రచిస్తోంది. మరోవైపు, తెలంగాణ నిర్వహించే భారత్ సమ్మిట్‌లో 70కి పైగా దేశాల నుంచి 1,000 మందికి పైగా ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, గ్లోబల్ పాలసీ మేకర్స్ పాల్గొంటున్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్లోబల్ ఈక్విటీ, సాంకేతికత, ఫ్యూచర్ సిటీ కాన్సెప్ట్‌లతో గ్లోబల్ బ్రాండ్‌లను ఆకర్షించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు. హైదరాబాద్ ఇప్పటికే పొందిన ఐటీ అండ్ ఫార్మా గ్లోబల్ అడ్వాంటేజ్‌ను మరింత ముందుకు తీసుకెళ్తూ గ్రీన్ ఎనర్జీ, ఏఐ, స్పేస్ టెక్నాలజీ విభాగాలలో వేల కోట్ల పెట్టుబడులను సాధించడమే తెలంగాణ వ్యూహంగా ఉంది.ఈ రెండు సమ్మిట్‌ల పోలికలో మౌలిక సదుపాయాలు, ఎకోసిస్టమ్స్ ప్రధాన వ్యూహాత్మక భిన్నత్వాలుగా నిలుస్తున్నాయి. తెలంగాణ తన ప్రపంచ శ్రేణి హైదరాబాద్ నగర మౌలిక వసతులు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు , వేగవంతమైన అనుమతుల వ్యవస్థలను ప్రధాన ఆయుధాలుగా ఉపయోగిస్తుంటే.. ఆంధ్రప్రదేశ్ తన విస్తారమైన సముద్ర తీరం, పోర్టు ఆధారిత రవాణా, గ్రీన్ హైడ్రోజన్, స్పేస్ టెక్నాలజీ హబ్‌లను చూపుతూ మల్టీనేషనల్స్ కంపెనీలకు ఆకర్షణీయమైన ప్రాధాన్యతలను అందిస్తోంది. కార్పొరేట్ సంస్థల కోణంలో చూస్తే, ఈ రేసు ద్వారా రెండు రాష్ట్రాలకు పెట్టుబడులు రావడం దేశానికే ప్రయోజనకరంగా మారుతోంది. అయితే ఏ రాష్ట్రం ఎంత సులభతర వాణిజ్యం , సింగిల్ విండో విధానం , స్థిరమైన నిధులు అందిస్తుందనే అంశంపైనే ఒప్పందాల కార్యరూపం ఆధారపడి ఉంటుంది. పెట్టుబడుల సమ్మిట్ వేదికపై ఎవరి ఒప్పందాల సంఖ్య ఎంత, ఏ రాష్ట్రం అధిక గ్లోబల్ జెయింట్స్‌ను తమ భూభాగంలోకి ఆహ్వానిస్తుందో రాబోయే రోజుల్లో తేలాల్సి ఉంది. తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న ఈ పెట్టుబడుల పోటీ రాజకీయ రంగానికి అతీతంగా అభివృద్ధికి కొత్త గమనకాలాన్ని ఇస్తోంది. విశాఖపట్నం పోర్టు లొకేషన్ బలం కాగా, హైదరాబాద్ అవిష్కరణల నెట్‌వర్క్ తెలంగాణకు అడ్వాంటేజ్. నవంబర్ రెండో వారంలో వెలువడే పెట్టుబడుల ఒప్పందాలు రాబోయే రోజుల్లో ఏపీ, తెలంగాణ రాజకీయ శ్రేణుల మైలేజ్‌ను శాసించే ప్రధాన కారకాలుగా నిలవబోతున్నాయని అనుకోవచ్చు.

కోయగూడెం ఓసీ-3ను సింగరేణి సంస్థ ద్వారానే నిర్వహించాలి

- ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తే ఉద్యమం తప్పదు

- సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా



టేకులపల్లి, నవంబర్ 16 : కోయగూడెం ఓసీ-3 బొగ్గు బ్లాక్‌ను ప్రైవేటు సంస్థలకు అప్పగించేందుకు ప్రభుత్వం టెండర్లు పిలవడాన్ని నిరసిస్తూ సీపీఐ, ఏఐటీయూసీ సంయుక్త ఆధ్వర్యంలో టేకులపల్లి మండలం బోడు సెంటర్‌లో సోమవారం సుమారు నాలుగు గంటల పాటు ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా మాట్లాడుతూ.. సింగరేణి అనేది కేవలం బొగ్గు గనుల సంస్థ మాత్రమే కాదని, తెలంగాణ ప్రజల ఆస్తి అన్నారు. లక్షలాది మంది కార్మికుల చెమట, రక్తం, ప్రాణ త్యాగాలతో నిర్మితమైన సింగరేణి సంస్థను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ప్రైవేటీకరణతో కార్మికుల ఉద్యోగ భద్రత దెబ్బతినడంతో పాటు వేతనాలు, సౌకర్యాలు తగ్గిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

కాంట్రాక్టు కార్మికుల సంఖ్య పెరిగి శాశ్వత ఉద్యోగాల కల్పనకు అవకాశం లేకుండా పోతుందన్నారు. కోయగూడెం ఓసీ-3ను సింగరేణి సంస్థే నిర్వహించాలని, సింగరేణి కార్మికులే బొగ్గు తవ్వాలని, తద్వారా వచ్చే లాభాలు ప్రజలకు, సంస్థ అభివృద్ధికి ఉపయోగపడాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే ప్రైవేటీకరణ టెండర్లను ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మరింత పెద్ద ఎత్తున సమ్మెకు, ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె. సారయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రేసు ఎల్లయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎండీ నజీర్ అహ్మద్, ఇల్లందు పట్టణ, మండల కార్యదర్శులు బాస శ్రీనివాస్, బొబ్బిశెట్టి సత్యనారాయణ, వజ్జా చిరంజీవి, ఇమాయిల్, పగడయ్య, టేకులపల్లి మండల కార్యదర్శి గుగులోత్ రాంచందర్, మాజీ మండల కార్యదర్శి ఉడుత ఐలయ్య, ఉపసర్పంచ్ కాసిం, జక్కుల కనకయ్య, యాదగిరి, భాస్కర్, శరత్, జయరాజు, మాలోత్ హరిసింగ్, యు. రామకృష్ణ, రాజేంద్ర ప్రసాద్, రాంబాబు, సోమరాజు, బిక్షపతి, ఆర్. నరసయ్య, కె. సారయ్య, డాక్టర్ రమేష్ బాబు, సాయి, లింగమూర్తి, గుగులోత్ సోని పాల్గొన్నారు.

వెంకన్న నిత్య అన్న ప్రసాద వితరణకు విరాళం

ఆత్రేయపురం : పాలకోడేరు మండలం, కోరుకొల్లు వాస్తవ్యులు సన్నిధి వంశీ సాయిరామ్ సత్య మణికంఠ మరియు వారి కుటుంబ సభ్యులు 57211/- రూపాయలు వేంకటేశ్వర స్వామి వారి నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి విరాళంగా సమర్పించినారు



ఐజెయు-టీయుడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా తేజావత్ రవి నాయక్ నియామకం

మహబూబాబాద్ జిల్లాకు రాష్ట్రస్థాయి గుర్తింపు.. సీనియర్ జర్నలిస్ట్‌కు కీలక బాధ్యత



మహబూబాబాద్, :ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజెయు) అనుబంధ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టియుడబ్ల్యూజే - హెచ్-143) రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా మహబూబాబాద్ జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ తేజావత్ రవి నాయక్ ఎన్నికయ్యారు. యూనియన్ అధ్యక్షుడు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతి సాగర్ నియమించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి గోర్ల బుచ్చన్న ఈ నెల 15న అధికారిక ఎన్నికల ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యుల జాబితాలో మహబూబాబాద్ జిల్లా నుంచి రవి నాయక్ పేరు చోటు దక్కించుకుంది. మాధపురం శివారు తేజావత్ తండాకు చెందిన రవి నాయక్ ప్రస్తుతం ఆంధ్రజ్యోతి దినపత్రికలో సీనియర్ జర్నలిస్టుగా పనిచేస్తున్నారు. టిటిడబ్ల్యూజేఏ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం తన కలం ద్వారా స్పందిస్తూ, జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా రవి నాయక్ మాట్లాడుతూ తనపై విశ్వాసంతో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా బాధ్యతలు అప్పగించిన నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు అల్లం నారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, టిటిడబ్ల్యూజేఏ రాష్ట్ర అధ్యక్షుడు మాలోతు తిరుపతి నాయక్, ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకుడు రాజ్‌నారాయణ, ఆంధ్రజ్యోతి జిల్లా స్టాఫర్ నవాబ్, మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ మద్దినేని గుట్టయ్య, కో-కన్వీనర్ గాడిపల్లి శేఖర్, రాష్ట్ర నాయకుడు ఈరగాని బిక్షం తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రస్థాయిలో అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ యూనియన్ బలోపేతానికి, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు, సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. రవి నాయక్ ఎన్నిక పట్ల మహబూబాబాద్ జిల్లా జర్నలిస్టులు, సహచరులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

కారేపల్లిలో ప్రజావాణిపై అధికారుల నిర్లక్ష్యం



కారేపల్లి, నవంబర్ 16 : ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం కారేపల్లిలో సోమవారం మొక్కుబడిగా సాగింది. ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు హాజరై ప్రజల నుండి వినతులు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సి ఉండగా, వారి గైర్హాజరీతో కార్యక్రమం నిర్వహణపై విమర్శలు వ్యక్తమయ్యాయి. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎంతో ఆశతో ప్రజలు కార్యాలయానికి వస్తుంటారని అధికారులు అందుబాటులో లేకపోవడం పట్ల పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజావాణి కేవలం నామమాత్రం నిర్వహణకే పరిమితం కాకుండా ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే వేదికగా ఉండాలని, ఉన్నతాధికారులు స్పందించి ప్రతి సోమవారం నిర్వహించే కార్యక్రమానికి సంబంధిత అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

భక్తుల కోసం పటిష్ట బందోబస్తు

పిఠాపురం: కార్తీక మాసం పాదగయా క్షేత్రానికి భక్తుల రద్దీ దృష్టిలో వుంచుకుని ఆలయం వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు పిఠాపురం సీఐ జీవీవీ సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఈవో కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్, ఆలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. కార్తీక సోమవారాలు, పౌర్ణమి, ఇతర పర్వదినాల్లో భక్తుల తాకిడి ఆలయానికి అధికంగా వుంటుందని ఈవో వివరించారు. సీఐ మాట్లాడుతూ పాదగయా క్షేత్రం ఎదురు రహదారిపై భారీవాహనాలు ఇప్పటికే నియంత్రించామన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఆలయ పరిసర ప్రాంతాల్లోని దుకాణ యజమానులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో పట్టణ ఎస్ ఐ మణికుమార్, ఆలయ సిబ్బంది ప్రసాద్, సత్తిరాజు, దత్తు తదితరులు పాల్గొన్నారు.



ఏపీకి మరో తుపాను గండం..

ఈ నెల 20న విశాఖ-బాపట్ల మధ్య తీరం దాటే అవకాశం

- బంగాళాఖాతంలో బలపడుతున్న వాయుగుండం
- తీవ్ర తుపానుగా మారి ఏపీ తీరం వైపు రాక
- కోస్తాంధ్ర, రాయలసీమలో భారీ నుంచి అతి భారీ వర్షాలు
- గంటకు 145 కి.మీ వేగంతో బలమైన గాలుల ముప్పు



అమరావతి,: ఏపీకి మరో తుపాను ముప్పు పొంచి ఉంది. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం బలపడి తీవ్ర తుపానుగా మారనుందని, ఇది ఈ నెల 20వ తేదీన విశాఖపట్నం–బాపట్ల మధ్య తీరాన్ని దాటే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. ఈ తుపాను ప్రభావంతో రాష్ట్రంలోని కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో భారీ వర్షాలు, బలమైన గాలులు వీచే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ప్రస్తుతం ఈ వాతావరణ వ్యవస్థ ఆగ్నేయ, నైరుతి బంగాళాఖాతంలో కేంద్రీకృతమై ఉంది. ఇది విశాఖపట్నానికి సుమారు 960 కిలోమీటర్ల దూరంలో ఉందని అధికారులు తెలిపారు. ఈ వ్యవస్థ వాయవ్య దిశగా కదులుతూ సోమవారం (నవంబర్ 16) నాటికి తుపానుగా, మంగళవారం (నవంబర్ 17) నాటికి తీవ్ర తుపానుగా మారనుందని ఐఎండీ అంచనా వేసింది. ఆ తర్వాత ఇది ఏపీ తీరం వైపు పయనించనుంది. ఈ తుపాను ప్రభావంతో నవంబర్ 19, 20 తేదీల్లో కోస్తాంధ్రలోని పలు ప్రాంతాలతో పాటు రాయలసీమలోని కొన్నిచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్. కరుణసాగర్ తెలిపారు. తీర ప్రాంతాల్లో గంటకు 90 నుంచి 100 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, కొన్నిచోట్ల గాలి వేగం 110 నుంచి 145 కిలోమీటర్ల వరకు కూడా ఉండవచ్చని ఆయన వివరించారు. ముఖ్యంగా శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, బాపట్ల జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. నెల్లూరు, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురవవచ్చని అంచనా వేస్తున్నారు. రానున్న గురు, శుక్రవారాల్లో ఉత్తరాంధ్ర తీర ప్రాంతాన్ని తీవ్ర తుపాను సమీపించనుందని, భారీ వర్షాలు, బలమైన గాలులు ఉంటాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్‌డీఎంఏ) కూడా హెచ్చరించింది. మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని, తీరప్రాంత ప్రజలు ఎప్పటికప్పుడు అధికారిక ప్రకటనలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఇటీవలే మురసు తుపాను రాష్ట్రాన్ని ప్రభావితం చేసిన నేపథ్యంలో తాజా తుపాను హెచ్చరికలతో అధికార యంత్రాంగం పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తోంది.

పరీక్షలో ఏఐతో చీటింగ్.. ఒప్పుకున్న టాపర్!

- దక్షిణ కొరియా ట్యాక్స్ అకౌంటెంట్ పరీక్షలో టాపర్‌గా నిలిచిన అభ్యర్థి
- ఏఐ సహాయంతో చీటింగ్ చేసినట్టు అంగీకారం
- మైక్రో కెమెరా, స్మార్ట్‌ఫోన్‌తో ప్రశ్నలకు సమాధానాలు పొందిన వైనం
- దేశవ్యాప్త ప్రవేశ పరీక్షల ముందు ఘటనతో ప్రభుత్వం అప్రమత్తం
- పోలీసులకు లొంగిపోయి నేరం ఒప్పుకున్న నిందితుడు



దక్షిణ కొరియా: దక్షిణ కొరియాలో ఓ సంచలన ఘటన వెలుగుచూసింది. దేశంలో అత్యంత కఠినమైన జాతీయ ట్యాక్స్ అకౌంటెంట్ అర్హత పరీక్షలో టాపర్‌గా నిలిచిన ఓ అభ్యర్థి.. తాను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సహాయంతో చీటింగ్ చేసినట్లు అంగీకరించాడు. దాదాపు ఫుల్ మార్కులు సాధించి అందరినీ ఆశ్చర్యపరిచిన అతను, చివరికి తానే స్వయంగా నేరం ఒప్పుకోవడం సంచలనం సృష్టిస్తోంది. సదరు అభ్యర్థి, ఆదివారం ఓ యూట్యూబ్ ఛానెల్ వీడియో ద్వారా తన తప్పును ఒప్పుకున్నాడు. పరీక్ష సమయంలో ఏఐ గ్లాసెస్ పెట్టుకొని ప్రశ్నలను ఫొటోలు తీశానని, ఏఐ టూల్ ద్వారా ఫోన్‌కు పంపి సమాధానాలు రాశానని వివరించాడు. తాను నిజాయతీగా విజయం సాధించలేదని, అందుకు క్షమాపణలు చెబుతున్నానని పేర్కొన్నాడు. ఏప్రిల్, జులై నెలల్లో జరిగిన ఈ పరీక్షలో హాన్ అసాధారణ ప్రతిభ కనబరిచాడు. మొదటి రౌండ్‌లో 400 మార్కులకు గాను 397.5 మార్కులు సాధించాడు. మొత్తం 160 ప్రశ్నలకు 159 సరైన సమాధానాలు రాయడంతో అతనిపై అనుమానాలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలోనే అతను తన న్యాయవాది ద్వారా సియోల్ పోలీసులకు లిఖితపూర్వకంగా వాంగ్మూలం సమర్పించాడు. ఈ వాంగ్మూలం అందిందని పోలీసులు ధ్రువీకరించారు. ఈ గురువారం దేశవ్యాప్తంగా జరగనున్న వార్షిక కాలేజీ ప్రవేశ పరీక్షల ముందు ఈ ఘటన వెలుగులోకి రావడంతో దక్షిణ కొరియా ప్రభుత్వం అప్రమత్తమైంది. అధ్యక్ష భవనం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తోందని, భవిష్యత్తులో ఇలాంటి మోసాలను అరికట్టేందుకు అత్యవసర చర్యలు చేపడుతున్నామని ఉన్నతాధికారులు తెలిపారు. పరీక్షలను పారదర్శకంగా నిర్వహిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది.

టీడీపీ తమ్ముళ్లలో బయటపడుతున్న అసంతృప్తి




కాకినాడ, : ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ నాయకత్వంపై క్యాడర్ అంత సంతృప్తికరంగా లేరు. ఇటీవల జరిగిన జరిగిన పట్టణ స్థానిక సంస్థలు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల సందర్భంగా ఎన్డీఏ కూటమి భారీ విజయం సాధించినప్పటికీ, సీట్ల సర్దుబాటు మరియు స్థానిక నాయకత్వ నిర్ణయాలపై తెలుగుదేశం పార్టీ క్యాడర్‌లో పలుచోట్ల అసంతృప్తి వ్యక్తమైంది. కూటమి ధర్మం పేరుతో మిత్రపక్షాలకు సీట్లు కేటాయించడంపై క్షేత్రస్థాయి శ్రేణులు, ఆశావహులు తమ అసహనాన్ని వెళ్లగక్కారు. పార్టీ నుంచి కష్టపడిన తమకు ఎలాంటి పదవులు ఇవ్వకుండా, టీడీపీ కార్యకర్త జెండా వదలకుండా పనిచేస్తాడని చంద్రబాబు కితాబు ఇవ్వడాన్ని కొందరు సోషల్ మీడియా వేదికగా తప్పుపడుతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఒకలా, లేనప్పుడు మరొకలా వ్యవహరించడం ఈ నాయకత్వానికి పరిపాటిగా మారిందని, సీటు దక్కకపోతే రెబల్స్ గా పోటీ చేస్తే తిరిగి పార్టీలోకి చేర్చుకోలేదని చంద్రబాబు చెప్పడంపై కూడా కార్యకర్తలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.ఎన్నికల సమాచారం చూడండికూటమి సీట్ల పంపకాలపై అసంతృప్తిగా క్యాడర్ లో నెలకొంది. రాష్ట్రవ్యాప్తంగా పట్టణ స్థానిక సంస్థల్లో టీడీపీ 89, జనసేన 25, బీజేపీ 9 స్థానాల్లో పోటీ చేసేలా సీట్ల పంపకాలు జరిగాయి. అయితే, రెండు దశాబ్దాలుగా కోర్టు కేసులతో పోరాడి ఎన్నికలకు సిద్ధం చేసిన రాజాం మున్సిపల్ చైర్‌పర్సన్ స్థానాన్ని జనసేనకు కేటాయించడంపై స్థానిక టీడీపీ నేతలు ఎమ్మెల్యే కొండ్రు మురళీమోహన్‌కు వినతిపత్రం ఇచ్చి తమ అసంతృప్తిని అధిష్టానానికి తెలియజేశారు. తమ అభిప్రాయాలను తీసుకోకుండా, స్థానిక సంస్థల నాయకత్వం మనసులో ఉన్నది తెలుసుకోకుండా, కనీసం ఎమ్మెల్యేలను కూడా భాగస్వామ్యులుగా చేయకుండా నిర్ణయం తీసుకోవడం ఏంటని కొందరు సూటిగా ప్రశ్నిస్తున్నారు. అధికారంలోకి వచ్చినప్పుడల్లా తమను పదవులకు దూరం చేయడం, అధికారం కోల్పోయిన తర్వాత మీ తర్వాతే ఎవరైనా అని ప్రకటనలు చేయడం షరా మామూలుగా మారిందని సోషల్ మీడియాలో క్యాడర్ చేస్తున్న కామెంట్స్ వైరల్ గా మారాయి.రెబల్స్‌పై అధిష్టానం వేటు వేయడాన్ని కూడా తప్పుపడుతున్నారు. టికెట్లు దక్కని ఆశావహులు పార్టీ ఆదేశాలను ధిక్కరించి స్వతంత్ర అభ్యర్థులుగా బరిలోకి దిగితే తప్పేంటని ప్రశ్నిస్తున్నారు. పలు జిల్లాలకు చెందిన 11 మందికి పైగా నేతలను టీడీపీ సస్పెండ్ చేసిందని, విజయనగరం, కృష్ణా, ఆలూరు, జెడి నెల్లూరు తదితర నియోజకవర్గాల్లో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారనే కారణంతో ఈ చర్యలు తీసుకుంటే కార్యకర్తలకు ఏం సందేశం ఇవ్వగలరని వారు ప్రశ్నిస్తున్నారు. నియోజకవర్గాల్లో వర్గ విభేదాలు, స్థానిక సంస్థల ఎన్నికల టికెట్ల కేటాయింపు మరియు సమన్వయకర్తల నియామకం విషయంలో అన్నమయ్య జిల్లా రాజంపేట వంటి నియోజకవర్గాల్లో టీడీపీ నాయకుల మధ్య అంతర్గత విభేదాలు, వర్గ పోరు బహిర్గతమైన విషయాన్ని గుర్తించలేదని, కార్యకర్తలకు మాత్రం అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఎన్నికల సమాచారం చూడండిరాబోయే పంచాయతీ ఎన్నికల్లోనూ మిత్రపక్షాలకు సీట్లు ఇలాగే పంచుకుంటూ పోతే సాధారణ ఎన్నికలకు మనసుపెట్టి పనిచేసెదవరని వారు ప్రశ్నిస్తున్నారు. ఈ ప్రశ్నలకు చంద్రబాబు మాత్రమే సమాధానమివ్వాలని కోరుతున్నారు.

ఏపీలో ఈ మూడు నగరాలు జాతీయ స్థాయిలో రికార్డులు

విశాఖపట్టణం : కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతి ఏడాది స్వచ్ఛ సర్వేక్షణ్ పరిశుభ్రత సర్వే ఫలితాలను వెల్లడిస్తుంటుంది. దేశంలో పరిశుభ్రతను పెంపొందించడం.. స్వచ్ఛతను కాపాడటం దీని వెనుక ఉన్న ఉద్దేశం. పరిశుభ్రమైన నగరాల జాబితా ను ప్రకటించి.. వాటికి ప్రోత్సాహకాలను కేంద్రం అందిస్తూ ఉంటుంది. ఈసారి కేంద్రం ప్రకటించిన జాతీయ ర్యాంకింగ్ ల ప్రకారం.. ఆంధ్ర ప్రదేశ్‌లోని మూడు పట్టణాలు కీలక స్థానాలలో నిలిచాయి. తద్వారా ఏపీలో మూడు పట్టణాల గురించి జాతీయస్థాయిలో చర్చ నడుస్తోంది. ఇదే సమయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు.. అమలు చేస్తున్న విధానాలను ఇతర రాష్ట్రాలు అధ్యయనం చేస్తున్నాయి.కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సర్వేఫలితాల ప్రకారం దేశంలోనే అత్యంత పరిశుభ్రమైన నగరంగా మహారాష్ట్రలోని నవి ముంబై నిలిచింది. రెండో స్థానంలో గుజరాత్ రాష్ట్రంలోని సూరత్ నగరం నిలిచింది. ఇక మూడో స్థానంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ నిలిచింది.దక్షిణాది ప్రాంతాలలో విజయవాడ కంటే ఎన్నో పెద్ద నగరాలు ఉన్నాయి. హైదరాబాద్.. చెన్నై.. బెంగళూరు.. తిరువనంతపురం వంటి నగరాలు ఉన్నప్పటికీ.. వాటన్నిటిని దాటేసి విజయవాడ దేశంలోనే మూడవ స్వచ్ఛ నగరంగా ఎదగడం అంటే మామూలు విషయం కాదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విశాఖపట్నంలో పరిశుభ్రత మీద ప్రధానంగా ఫోకస్ చేసింది. తడి చెత్త.. పొడి చెత్తను వేరువేరుగా సేకరిస్తుంది. గతంలో టిడిపి ప్రభుత్వం అధికారం ఉన్నప్పుడు నిర్మించిన కేంద్రాలను మరోసారి పునరుద్ధరించింది. చెత్త సేకరణ వాహనాలను పెంచింది. రోడ్లమీద చెత్త వేయకుండా ఎక్కడికక్కడ కుండీలను ఏర్పాటు చేసింది. తద్వారా విజయవాడ నగరం స్వచ్ఛతను సంతరించుకుంది. ఇటీవల కాలంలో ప్రభుత్వం విజయవాడ నగరం మీద మరిత ఫోకస్ చేయడంతో నగరం పరిశుభ్రంగా కనిపిస్తోంది. అందువల్లే అత్యంత పరిశుభ్రమైన నగరంగా విజయవాడ మూడో స్థానంలో నిలిచింది.ఇక జనాభా పరంగా చూసుకుంటే గ్రేటర్ విశాఖపట్నం మొదటి స్థానంలో గెలిచింది. 10 లక్షలు అంతకుమించిన జనాభా ఉన్న నగరాల జాబితాలో విశాఖపట్నం మొదటి స్థానంలో ఉంది. విశాఖపట్నం తర్వాత మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని జబల్పూర్ రెండవ స్థానం.. ఉత్తరప్రదేశ్‌లోని లక్నో మూడో స్థానంలో ఉన్నాయి. జీవనానికి అనుకూలమైన పరిస్థితులు.. ఉపాధి అవకాశాలు.. ప్రభుత్వ అనుకూల నిర్ణయాల వల్ల విశాఖపట్నంలో జనాభా వృద్ధి చెందుతోంది. స్థానికులే కాకుండా.. ఇక్కడ అనేక రకాల ప్రాంతాలకు చెందినవారు జీవిస్తున్నారు. రకరకాల పనులు చేసుకుంటూ ఉపాధి పొందుతున్నారు. ముఖ్యంగా ఐటి.. ఫార్మా.. లాజిస్టిక్స్.. వంటి రంగాలలో విశాఖపట్నం వృద్ధిని సాగిస్తోంది. ప్రభుత్వం కూడా ఐటీ పరంగా విశాఖపట్నం నగరానికి ప్రాధాన్యం ఇవ్వడంతో.. వృద్ధి వేగంగా సాగిపోతోంది. ఇతర ప్రాంతాల వారు ఇక్కడ వచ్చి నివసించడానికి ప్రధాన కారణం కూడా అదే. అందువల్లే విశాఖపట్నం దేశంలోనే అత్యధిక జనాభా ఉన్న నగరంగా ఆవిర్భవించింది.మూడు నుంచి పది లక్షల జనాభా ఉన్న నగరాలలో గుంటూరు మూడో స్థానంలో నిలిచింది. ఈ జాబితాలో మధ్యప్రదేశ్లోని ఉజ్జయిని మొదటి స్థానంలో ఉంది. పంజాబ్లోని చండీగఢ్ రెండవ స్థానంలో ఉంది. ఆంధ్రప్రదేశ్లోని గుంటూరు మూడో స్థానంలో ఉంది.. గుంటూరు నగరంలో ఈ స్థాయిలో జనాభా అభివృద్ధి చెందడానికి ప్రధాన కారణం ఇక్కడ లభిస్తున్న ఉపాధి అవకాశాలు. స్థానికంగా అనుకూలంగా ఉన్న వనరులు.. ప్రభుత్వ విధానాలు కూడా అనుకూలంగా ఉండడంతో ఇక్కడికి చాలామంది వచ్చి ఉపాధి పొందుతున్నారు.గతంలో కేంద్రం విడుదల చేసే జాబితాలో ఆంధ్రప్రదేశ్ నుంచి అంతగా ప్రాధాన్యం లభించేది కాదు. కానీ ఈసారి విజయవాడ.. విశాఖపట్నం.. గుంటూరు వంటి ప్రాంతాలకు జాతీయస్థాయిలో గుర్తింపు లభించింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ మూడు ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలను వేగంగా చేపడుతోంది. వాటి ఫలితాలు కూడా కళ్ళ ముందు కనిపిస్తున్నాయి. అందువల్లే ఈ మూడు నగరాలు జాతీయస్థాయిలో గుర్తింపు సాధించాయి. ఈ మూడు నగరాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి.. సామాజిక అభివృద్ధికి.. పట్టుకొమ్మలు.

రామాపురంలో టీడీపీ కార్యకర్తల కారుపై దాడి..


మంత్రి మండిపల్లి తీవ్ర ఆగ్రహం!



రామాపురం:అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గంలోని రామాపురంలో టీడీపీ కార్యకర్తల కారుపై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి అద్దాలు ధ్వంసం చేసిన ఘటనతో రాజకీయ ఉద్రిక్తత నెలకొంది.ఈ ఘటనపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పందిస్తూ, బయటి ప్రాంతాల నుంచి వ్యక్తులను తీసుకొచ్చి దాడులు చేయించారని మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డిపై ఆరోపణలు చేశారు. టీడీపీ కార్యకర్తలను భయపెట్టే ప్రయత్నాలను సహించేది లేదని హెచ్చరించారు.రాజకీయాలు ప్రజాస్వామ్య పద్ధతిలో జరగాలి తప్ప దాడులు, దౌర్జన్యాలకు తావుండకూడదని మంత్రి స్పష్టం చేశారు.

పొలంలో ముల్లు గుచ్చుకుంటే ఆగలేదు..

అడవిలో పాములను చూసి ఎందుకు భయపడ్డాడు?



ఒక అడవి అంచున ఉన్న గ్రామంలో రాఘవ అనే యువకుడు నివసించేవాడు. అతను ప్రతిరోజూ ఉదయాన్నే లేచి, తన పొలానికి వెళ్లి కష్టపడి పనిచేసేవాడు. ఒకరోజు గ్రామ పెద్ద రాఘవను పిలిచి, అతనికి ఒక పెద్ద బాధ్యతను అప్పగించాడు. 'రాఘవ! ఈ అడవి అవతల ఉన్న 'జ్ఞాన శిఖరం'పై ఒక అమూల్యమైన దివ్య రత్నం ఉంది. దానిని తీసుకువస్తే మన ఊరి ప్రజలందరి అజ్ఞాన చీకట్లు తొలగిపోతాయి. ఆ గమ్యం చాలా దూరం, దారిలో భయంకరమైన అడవి, చీకటి గుహలు, విషసర్పాలు ఉంటాయి. ప్రయాణం చాలా దుర్గమం' అని చెప్పాడు. రాఘవ వెంటనే ప్రయాణానికి సిద్ధమయ్యాడు. కానీ, అడవి దారిలో నిజంగానే పెద్ద పెద్ద బండరాళ్లు, కారుచీకట్లు, కాలనాగులు ఎదురయ్యాయి. అప్పుడు రాఘవ కొద్దిగా భయపడి ఒక బండరాయి మీద కూర్చుండిపోయాడు. 'అయ్యో! పొలంలో ముల్లు గుచ్చుకుంటేనే నొప్పితో అల్లాడిపోయాను. ఇక్కడ ఇన్ని కష్టాలు, విషసర్పాలు ఉన్నాయి. నేను ఈ గమ్యాన్ని చేరుకోలేనేమో!' అని కుంగిపోయాడు. తన విలువైన సమయాన్నంతా ఆ భయంతోనే వృథా చేయసాగాడు. అప్పుడే ఒక బాటసారి వచ్చి రాఘవ భుజం తట్టి ఇలా అన్నాడు. 'బాబూ! పొలంలో ముల్లు గుచ్చుకుంటే వెంటనే తీసివేసి ఎలా నడిచావో గుర్తు చేసుకో! జీవితం చాలా చిన్నది, కానీ నువ్వు సాధించాల్సింది చాలా పెద్దది. చిన్న చిన్న ఆటంకాలకే కనుక ఇక్కడే కూర్చుండిపోతే, నీ జీవిత కాలం సరిపోదు. ఆ కాలనాగులను, చీకట్లను లెక్కచేయకుండా నీ లక్ష్యం వైపు అడుగులు వేయి' అన్న మాటలు విన్న రాఘవలో ఒక కొత్త ఉత్సాహం, ధైర్యం ఉప్పొంగాయి. దారిలో ఎదురైన పాములను, చీకట్లను తన ఆత్మైస్థైర్యంతో దాటుకుంటూ ముందుకు సాగాడు. అనుకున్నట్లుగానే 'జ్ఞాన శిఖరం' చేరి ఆ దివ్య రత్నాన్ని సాధించి, గ్రామపెద్దకి అందించి, ఎంతో మంచి పేరు తెచ్చుకున్నాడు. చిన్న చిన్న లౌకిక ఆటంకాలకే మనం కుంగిపోకుండా, జీవితంలోని అసలైన గొప్ప గమ్యాన్ని దృష్టిలో పెట్టుకుని సాగిపోతే... కష్టాలు ఎంత పెద్దవైనా వాటిని అధిగమించడం సాధ్యమవుతుంది. రాఘవ పొలంలో ముల్లు గుచ్చుకున్నప్పుడు ఆగిపోలేదు. కానీ, పెద్ద అడవిలోకి వెళ్లేసరికి భయపడి ఆగిపోయాడు. ఇక్కడ సమస్య పరిమాణం మారలేదు, మనిషి మానసిక ధైర్యం మాత్రమే సన్నగిల్లింది. కష్టాలు ఎంత పెద్దవైనా, వాటిని చూసి బెదిరిపోకుండా ఎదుర్కొనే మానసిక దృఢత్వమేస్థైర్యం. మనం దైనందిన జీవితంలో ఎదుర్కొనే చిన్న చిన్న సమస్యలు ఆ ముల్లు లేదా వర్షం లాంటివి. వాటిని మనం ఎంతో సులువుగా పరిష్కరించుకుంటాం, సర్దుకుపోతాం. కానీ, జీవితం అసలైన పరమార్థం లేదా ఉన్నత లక్ష్యం విషయానికి వచ్చేసరికి, కొంచెం పెద్ద కష్టం రాగానే కుంగిపోతుంటాం. అసలు గమ్యాన్ని మర్చిపోయి లౌకిక సమస్యల చుట్టూనే తిరుగుతుంటాం. ఈ వ్యత్యాసాన్ని గ్రహించడమే అసలైన అంతరార్థం. గొప్ప పనులేవీ ఒక్కరోజులో జరగవు. కాలంతో పాటు ఓర్పుగా నిలబడే తత్వమే సాధారణ వ్యక్తులను అసాధారణ సాధకులుగా మారుస్తుంది. కష్టంలో మునిగిపోకుండా, మిమ్మల్ని మీరు మూడో వ్యక్తి స్థానంలో నిలబెట్టి చూడాలి. 'నా స్నేహితుడికి ఈ కష్టం వస్తే నేను ఏ సలహా ఇస్తాను?' అని ఆలోచిస్తే స్పష్టమైన మార్గం కనిపిస్తుంది. గాయం తగిలినప్పుడు నడక ఆపనట్లే... వైఫల్యం ఎదురైనప్పుడు ప్రయత్నం ఆపకూడదు. కష్టాలు మన శక్తిని తగ్గించడానికి రావు. మనలో దాగి ఉన్న అపారమైన శక్తిని బయటకు తీయడానికే వస్తాయి.

విజయ డెయిరీ' బోర్డుపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కీలక ఉత్తర్వులు..


ఆంధ్రప్రదేశ్:విజయ డెయిరీ ఛైర్మన్‌గా ఎన్నికైన మాజీ ఎమ్మెల్యే దాసరి బాలవర్ధన రావు ఎన్నిక చెల్లదని హైకోర్టు స్పష్టం చేసింది. ఛైర్మన్‌తో పాటు మరో నలుగురు బోర్డు డైరెక్టర్ల ఎన్నికలు కూడా చెల్లవని కోర్టు తేల్చి చెప్పింది.ఈ ఎన్నికల సమయంలో 10 మంది కోరం సభ్యులు ఉండాలి, కానీ కేవలం 8 మందే హాజరుకావడంతో నిబంధనల ప్రకారం ఈ ఎన్నికలు చెల్లవని హైకోర్టు వెల్లడించింది. గతంలో చలసాని ఆంజనేయులు రాజీనామా తర్వాత దాసరి బాలవర్ధన రావును ఎన్నుకోగా, ఈ ఎన్నికలను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది.ఛైర్మన్‌తో పాటు మరో నలుగురు బోర్డు డైరెక్టర్ల ఎన్నిక కూడా చెల్లదని హైకోర్టు ఆదేశాలు.పోటీ చేసిన అభ్యర్థులను అనర్హులుగా తేలుస్తూ హైకోర్టు ఆదేశాలు.



1950 తర్వాత అత్యంత తీవ్రమైన ఎల్‌నినో

2027 వరకు ప్రపంచానికి తప్పని ముప్పు!

- 2027 మార్చి వరకు దీని ప్రభావం కొనసాగే అవకాశం
- పసిఫిక్ మహాసముద్రంలో రికార్డు స్థాయిలో పెరుగుతున్న ఉపరితల ఉష్ణోగ్రతలు
- ప్రపంచవ్యాప్తంగా వర్షపాతం, ఉష్ణోగ్రతల్లో భారీ మార్పులు!
- అమెరికాకు చెందిన ఎన్‌వోఏఏ, డబ్ల్యూఎంవో సంస్థల నివేదిక



ప్రపంచ వాతావరణాన్ని తీవ్రంగా ప్రభావితం చేసే ఎల్‌నినో మరింత బలపడుతోంది. 1950 తర్వాత ఇదే అత్యంత శక్తిమంతమైన ఎల్‌నినోగా మారనుందని, దీని ప్రభావం 2027 మార్చి వరకు కొనసాగవచ్చని అమెరికాకు చెందిన నేషనల్ ఓషియానిక్ అండ్ అట్మాస్ఫియరిక్ అడ్మినిస్ట్రేషన్ (ఎన్‌వోఏఏ) తాజాగా హెచ్చరించింది. ఈ పరిణామం ప్రపంచవ్యాప్తంగా వాతావరణ సరళిలో భారీ మార్పులకు కారణం కానుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఎల్‌నినో కారణంగా భూమధ్యరేఖ వెంబడి పసిఫిక్ మహాసముద్రం ఉపరితల ఉష్ణోగ్రతలు అసాధారణ స్థాయిలో వేగంగా పెరుగుతున్నాయి. ఈ పెరుగుదల గతంలోని అన్ని రికార్డులను బద్దలు కొట్టనుందని ఎన్‌వోఏఏ తన నివేదికలో స్పష్టం చేసింది. ఈ ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా వర్షపాతంలో తీవ్ర వ్యత్యాసాలు చోటుచేసుకుంటాయి. కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు, వరదలు సంభవించనుండగా, మరికొన్ని ప్రాంతాల్లో తీవ్ర కరవు పరిస్థితులు నెలకొంటాయని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. అంతేకాకుండా, ప్రపంచవ్యాప్తంగా సగటు ఉష్ణోగ్రతలు పెరగడం, అడవుల్లో కార్చిచ్చులు అధికమవడం వంటి పరిణామాలు కూడా సంభవిస్తాయి. ఎన్‌వోఏఏ, ప్రపంచ వాతావరణ సంస్థ (డబ్ల్యూఎంవో) నివేదికల ప్రకారం, ఎల్‌నినో తీవ్రత క్రమంగా పెరుగుతూనే ఉంది. ముఖ్యంగా 2027 జనవరి నుంచి మార్చి మధ్య కాలంలో ఇది అత్యంత బలమైన స్థాయిలో కొనసాగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో వివిధ దేశాలు వాతావరణ మార్పులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

మాటల్లో కాదు... చేతల్లో ఎక్కడ..?

అమలు కాని జగన్ వ్యూహాలు



గుంటూరు, : వైసీపీఅధినేత వైఎస్ జగన్ కార్యకర్తలను దగ్గరకు తీసుకోవడం లేదు. అసలు వారిని గురించి పట్టించుకోవడం లేదు. కేవలం సమావేశాల్లో ప్రసంగాల్లో తప్ప ఆయన స్వయంగా కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన పాపాన పోలేదని వాపోతున్నారు. పార్టీ కోసం ఏమీ ఆశించకుండా పోరాడుతున్న కార్యకర్తలను అధికారంలో ఉన్నప్పుడు అంతే. లేనప్పుడు కూడా తీరు మారకపోవడాన్ని కొందరు తీవ్రంగా తప్పుపడుతున్నారు. మరొకవైపు వైసీపీ కోసం సోషల్ మీడియా కార్యకర్తలతో సమావేశాలను నిర్వహించలేదు. ప్రధాన మీడియాకు పోటీగా కార్యకర్తలు ఎప్పటికప్పుడు సోషల్ మీడియా కార్యకర్తలు పార్టీ కోసం కష్టపడుతున్నా వారిని గుర్తించడం లేదని, కనీసం గుర్తింపు కార్డు కూడా ఇవ్వకపోవడమేంటని వైఎస్ జగన్ ను కొందరు సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తున్నారు. కార్యకర్తల బీమా పథకాన్నికూడా అమలు చేయడం లేదు. కానీ నిన్న గాక మొన్న వచ్చిన పార్టీలు కూడా బీమా సౌకర్యాలను కల్పిస్తుంటే పార్టీ పెట్టి ఇన్నేళ్లవుతున్నా పట్టించుకోకపోవడాన్ని బట్టి జగన్ కు క్యాడర్ పట్ల ఎంత మమకారం ఉందో అర్థమవుతుందని తెలిపారు. పెట్టుబడి దారులకు రక్షణ చట్టం స్వచ్ఛందంగా పనిచేస్తున్న వారిని... వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ సోషల్ మీడియా విభాగంతో సమావేశం నిర్వహించారు. కానీ వారంతా డబ్బులు తీసుకుని పనిచేసేవారని, అయితే స్వచ్ఛందంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి, జగన్ పై అభిమానంతో కష్టపడుతున్న వారిని మాత్రం గుర్తించడం లేదని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, రాష్ట్ర సోషల్ మీడియా అధ్యక్షుడు దొడ్డ అంజిరెడ్డి తదితర నేతల ఆధ్వర్యంలో సోషల్ మీడియా కార్యకర్తల సమావేశం జరిగిందని, అంతే తప్ప జగన్ ఇందులో పాల్గొనకపోవడాన్ని కూడా తప్పుపట్టింది. 2024న విశాఖపట్నం జిల్లా పెదపాలెంలోని చెన్నాస్ కన్వెన్షన్ హాల్‌లో సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లతో జగన్ ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఆ తర్వాత ఎక్కడని ప్రశ్నిస్తున్నారు. రాబోయే రోజుల్లో సోషల్ మీడియా వర్కర్లతో ప్రత్యేకంగా ఎక్కడెక్కడ సమావేశాలు నిర్వహిస్తారనే పూర్తి షెడ్యూల్ వివరాలు అందుబాటులో లేవు. ఎంత సేపటికి నియోజకవర్గాల ఇన్ ఛార్జులతోనే సమావేశమవుతున్నారని, పార్టీ గెలుపునకు కష్టపడే వారికి గుర్తింపు దక్కడం లేదని అంటున్నారు. కార్యకర్తలకు బీమా సౌకర్యం కల్పిస్తామని జగన్ ప్రకటన కూడా ఆచరణలో సాధ్యం కావడం లేదని కొందరు సోషల్ మీడియా వేదికగా వాపోతున్నారు. నాడు జగన్ ఏదైనా అనుకోని ఘటనలోనో, ప్రమాదవశాత్తూ మరణించిన వైసీపీ కార్యకర్తల కుటుంబాలకు పార్టీ తరపున రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందించనున్నట్లుఈ ఏడాది సెప్టంబరు లో వైఎస్ జగన్ ప్రకటించారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 1, 2026 నుంచి అమల్లోకి వస్తుందని పార్టీ పేర్కొంది. ఆర్థిక సాయం పొందేందుకు పార్టీ జారీ చేసిన ఐది కార్డులు మరియు అవసరమైన డాక్యుమెంట్లను సమర్పించాల్సి ఉంటుందని చెప్పింది. అయితే ఇప్పటి వరకూ దానిపై ముందడుగు పడలేదని అంటున్నారు. సోషల్ మీడియా వేదికగా అధికార పార్టీ పై పోరు చేస్తున్న కార్యకర్తలకు న్యాయ సహాయం విషయంలో అన్యాయం జరుగుతుందన్నారు. కేసులు ఎదుర్కొంటున్న సోషల్ మీడియా కార్యకర్తలకు పార్టీ తరపున పూర్తి న్యాయ సహాయం అందిస్తామని, వారి వేధింపులను నమోదు చేసేందుకు 'డిజిటల్ డైరీ'ని ఉపయోగిస్తామని జగన్ చెప్పినా అది పెద్దగా వర్క్ అవుట్ కావడం లేదని అంటున్నారు. జగన్ ఇప్పటికీ మారకపోతే మొన్నటి ఎన్నికల పరిస్థితి తప్పదు.

విజయసాయిరెడ్డి రాజకీయ పార్టీ.. వైసిపికి నష్టమేనా..!

నెల్లూరు, : వైసిపి మాజీ నాయకుడు.. విజయసాయిరెడ్డి తన కొత్త పార్టీని ప్రకటించారు. పరివర్తన రాజనీతి పార్టీ అంటూ దానికి పేరు పెట్టారు. జెండాను కూడా ఆవిష్కరించారు. దేశభక్తి.. ప్రజల సంక్షేమం.. ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాల పరిరక్షణ తమ ప్రధాన లక్ష్యాలని ఆయన ప్రకటించారు.వైసిపి నుంచి నాయకులు బయటికి వస్తారా.. ఇది ఈ పార్టీకి సంబంధించిన కీలకమైన అంశం. విజయసాయిరెడ్డి ఒకప్పుడు వైసీపీలో కీలక నాయకుడు. జగన్ కు అత్యంత సన్నిహితుడు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా.. పార్లమెంటు వ్యవహారాలలో కీలకపాత్ర పోషించారు. గత ఎడాది జనవరిలో రాజకీయాలనుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించారు. ఇప్పుడు కొత్త పార్టీని ప్రకటించారు.కొత్త పార్టీ ప్రకటించిన విజయ సాయి రెడ్డికి వైసీపీలో ఉన్న పాత పరిచయాలు ఉపయోగపడే అవకాశం ఉంది. ముఖ్యంగా పార్టీలో ప్రాధాన్యం కోల్పోయిన నాయకులు.. జగన్ నాయకత్వం మీద అసంతృప్తితో ఉన్న నాయకులు.. రాజకీయంగా కొత్త వేదిక కోసం ఎదురుచూస్తున్న యువ నాయకులు విజయసాయి రెడ్డికి ఉపయోగపడే అవకాశం ఉంది.విజయసాయిరెడ్డి తన పార్టీని కేవలం వైసీపీకి ప్రత్యామ్నాయంగా కాకుండా టిడిపి.. వైసిపి.. జనసేనకు భిన్నమైన రాజకీయ వేదికగా పరిచయం చేశారు. ఈ ప్రకారం ఆయన మూడు పార్టీలకు బయట ఉన్న ఓటర్లను ఆకర్షించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. విజయసాయి రెడ్డి ప్రకటించిన ప్రతిపాదనలలో కొన్ని ఆసక్తికరమైన అంశాలు ఉన్నాయి. 25 నుంచి 40 సంవత్సరాల వయసు ఉన్న యువతకు 66% టికెట్లు ఇస్తారు. నిత్యావసర వస్తువుల ధరలను తగ్గిస్తారు. సౌర విద్యుత్ ద్వారా ఉచిత విద్యుత్ అందిస్తారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తారు. నిరుద్యోగ గ్రాడ్యుయేట్లకు భృతి కల్పిస్తారు. ఇవి ఆయన గతంలో ప్రకటించిన ప్రతిపాదనలు.విజయసాయిరెడ్డికి నెల్లూరు ప్రాంతంలో పాటు ఉత్తరాంధ్రలో రాజకీయ పరిచయాలు ఉన్నాయి. జగన్ తో సుదీర్ఘకాలం పనిచేసిన నాయకుడు ఇప్పుడు రాజకీయ వేదిక ఏర్పాటు చేయడం ఏపీ రాజకీయాలలో సంచలన పరిణామం లాగా మారింది. ఇది వైసిపి రాజకీయాల్లో ఎలాంటి మార్పులకు దారితీస్తుందో చూడాలి. 2029 అసెంబ్లీ ఎన్నికలకు ముందే పార్టీ సంస్థ గతంగా బలపడాలి. అభ్యర్థులను సిద్ధం చేసుకోవాలి. ప్రజల్లోకి తన విధానాలను తీసుకెళ్లాలి. ఇవన్నీ కూడా విజయసాయిరెడ్డి ముందు ఉన్న లక్ష్యాలు.విజయసాయి రెడ్డి పార్టీ పెట్టడం రాజకీయంగా కీలక పరిణామం. కానీ పార్టీ ఆవిర్భావ సభలో కనిపించే జనసమూహం కంటే.. ఆ తర్వాత గ్రామాలలో ఏర్పడే పార్టీ కమిటీలు.. చేరే నాయకులు.. ప్రజా సమస్యలపై చేసే పోరాటాలు.. వంటివి ఆ పార్టీ భవిష్యత్తును నిర్ణయిస్తాయి.

క్రిటికల్ మినరల్స్ వేటలో భారత్ దూకుడు..!

ముంబై, : క్రిటికల్ మినరల్స్.. ఇప్పుడివే ఓ దేశం అభివృద్ధిని , సైనిక సామర్థ్యానికి కొలమానమని చెప్పొచ్చు. ఎందుకంటే.. ఇవి ఎవరి గుప్పిట్లో ఉంటాయో వారిదే రాజ్యం. అందుకే.. వీటికోసం అమెరికా, చైనా పోటీ పడుతున్నాయి. ముఖ్యంగా అమెరికా అయితే.. వీటికోసం సైనిక ఘర్షణలు, చిన్నపాటి యుద్ధాలకు తెరతీస్తోంది. ఇక చైనా అయితే దశాబ్దం క్రితమే వీటి అవసరాన్ని గుర్తించి.. ఏకంగా పలుదేశాల్లో మైనింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. అయితే లేటెస్టుగా ఈరంగంలోకి భారత్ సైతం ఎంటరైంది.భవిష్యత్ అవసరాలకు కీలకమైన ఖనిజాల సేకరణలో భారత్ అత్యంత చురుగ్గా వ్యవహరిస్తోంది. 2025 జనవరి నుంచి ఇప్పటివరకు భారత్ మొత్తం 15 క్రిటికల్ మినరల్స్ ఒప్పందాలపై సంతకాలు చేసి గ్లోబల్ రేసులో అగ్రగామిగా నిలిచింది. క్లైమేట్ యాక్షన్ లైవ్ విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం, అంతర్జాతీయంగా కీలక ఖనిజ వనరులను చేజిక్కించుకోవడంలో భారత్ ప్రపంచంలోనే రెండో స్థానాన్ని దక్కించుకుంది.ఈ జాబితాలో 41 ఒప్పందాలతో అమెరికా మొదటి స్థానంలో ఉండగా, ఆ తర్వాత స్థానాన్ని భారత్ కైవసం చేసుకుంది. 11 ఒప్పందాలు మాత్రమే చేసుకున్న చైనా, కెనడా, సౌదీ అరేబియా, యూరోపియన్ యూనియన్ వంటి ప్రధాన దేశాలను భారత్ వెనక్కి నెట్టింది.ఎలక్ట్రిక్ వాహనాలు, ఆధునిక బ్యాటరీలు, విండ్ టర్బైన్లు, విద్యుత్ గ్రిడ్లు, సెమికండక్టర్ల తయారీకి లిథియం, కోబాల్ట్, నికెల్, గ్రాఫైట్, రాగి, అరుదైన భూ ఖనిజాలు (రేర్ ఎర్త్ ఎలిమెంట్స్) చాలా కీలకం. దేశీయంగా వీటి లభ్యత తక్కువగా ఉండటంతో, తన స్వచ్ఛ ఇంధన లక్ష్యాలను చేరుకోవడానికి విదేశీ వనరులను సురక్షితం చేసుకోవడమే ఏకైక మార్గమని భారత్ భావిస్తోంది.ఈ లక్ష్యాల కోసం జనవరి 2025లో కేంద్ర ప్రభుత్వం 'నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్'ను ఆమోదించింది. 2024-25 నుంచి 2030-31 ఆర్థిక సంవత్సరం వరకు కొనసాగే ఈ కార్యక్రమం కింద ప్రభుత్వం రూ.16,300 కోట్లు కేటాయించనుంది. దీనికి అదనంగా ప్రభుత్వ రంగ సంస్థలు మరో రూ.18,000 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నాయి. దేశీయంగా జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ) ఆధ్వర్యంలో 1,200 అన్వేషణ ప్రాజెక్టులను చేపట్టనున్నారు. వీటితో పాటు విదేశాల్లో ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా 26, ప్రైవేట్ సంస్థల ద్వారా మరో 24 మైనింగ్ ఆస్తులను సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ వ్యూహంలో భాగంగా అంతర్జాతీయ భాగస్వామ్యాలను భారత్ విస్తరిస్తోంది. ప్రభుత్వ రంగ సంస్థ ఖనిజ్ బిదేశ్ ఇండియా లిమిటెడ్ (కబిల్) అర్జెంటీనాకు చెందిన కామ్యెన్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది. కటమార్కా ప్రావిన్స్‌లోని 15,703 హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్న ఐదు లిథియం బ్లాకులను అన్వేషించేందుకు పనులు ప్రారంభించింది. అటు ఆస్ట్రేలియాతో కలిసి లిథియం, కోబాల్ట్ ఆస్తులలో ఉమ్మడి పెట్టుబడులపై భారత్ దృష్టి పెట్టింది. అలాగే జర్మనీ, నార్వేలతో కలిసి ప్రాసెసింగ్, రీసైక్లింగ్, సాంకేతిక రంగాలలో పరస్పర సహకారాన్ని భారత్ మరింత ముందుకు తీసుకెళుతోంది.

భర్త గొంతుకు నైలాన్ తాడు చుట్టి హత్య..!!

వివాహేతర సంబంధానికి అడ్డు వస్తాడని ఘాతుకం




నిజామాబాద్ : తన వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని.. ఒక మహిళ ప్రియుడితో కలిసి కట్టుకున్న భర్తనే కడతేర్చిన ఘటన నిజామాబాద్ నగరంలో ఆదివారం కలకలం రేపింది. నిజామాబాద్ వన్‌టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కోజా కాలనీ వాసి సహజత్‌ఖాన్ (40) వ్యక్తి భార్య ఫరానా బేగం.. కొంత కాలంగా మన్సూర్ అనే వ్యక్తితో వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తోంది. ఈ నంగతి తెలిసిన భర్త సహజత్‌ఖాన్.. భార్యను మందలించడంతోపాటు పునరావృతమైతే సహించనని హెచ్చరించాడు. ఈ విషయమై వారి మధ్య తరుచూ గొడవలు జరుగుతున్నాయి. తన వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్న భర్తను అడ్డు తొలగించుకోవడానికి ప్రియుడితో కలిసి పథకం రచించింది. ఆదివారం తెల్లవారు జామున నిద్రలో ఉన్న సహజత్‌ఖాన్ గొంతుకు నైలాన్ తాడుతో చుట్టి. చంపేసింది. బయట అందరికీ ఉరేసుకుని చనిపోయాడని నమ్మించడానికి ప్రయత్నించింది. తొలుత అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. తమదైన శైలిలో విచారించడంతో తామే హత్య చేశామని ఫరానాబేగం, ఆమె ప్రియుడు మన్సూర్ ఒప్పుకోవడంతో వారిని అరెస్టు చేసిన వన్‌టౌన్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతుడికి నలుగురు పిల్లలున్నారు.

ఆటోనగర్ ఆక్రమణలపై అధికారుల కొరడా !

కబ్జా ఆరోపణలపై స్పందించిన ఆర్‌అండ్‌బీ శాఖ.. సంబంధిత అధికారులకు లేఖలు !

జగ్గయ్యపేట:జగ్గయ్యపేట ఆటోనగర్ సమీపంలోని ఆర్‌అండ్‌బీ రోడ్డు మార్జిన్‌లో అనధికార ఆక్రమణలు, రాళ్ల ఏర్పాటు, భూమి లెవలింగ్, బోరింగ్ పంపు ఏర్పాటు అంశంపై అధికారులు స్పందించారు. జగ్గయ్యపేట ఆర్‌అండ్‌బీ సబ్‌డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తహసీల్దార్, జగ్గయ్యపేటకు లేఖ రాస్తూ.. రహదారి హద్దులను సర్వే చేయించి, ఆక్రమణలను తొలగించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.అంతేకాదు.. ఈ అంశంపై ఆర్‌అండ్‌బీ డివిజన్ విజయవాడ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, నందిగామ ఆర్‌డీఓ, జగ్గయ్యపేట మున్సిపల్ కమిషనర్, పోలీస్ సీఐ, ఎస్‌హెచ్‌ఓ, ట్రాఫిక్ ఎస్‌హెచ్‌ఓలకు లేఖ ప్రతులను పంపించారు.ప్రభుత్వ ఆస్తిని రక్షించేందుకు అత్యవసరంగా చర్యలు తీసుకోవాలని ఆర్‌అండ్‌బీ శాఖ స్పష్టం చేసింది. సర్వే రాళ్లు.. పసుపు--కుంకుమ.. నిమ్మకాయలు.. బోరింగ్.. అంటూ స్థానికంగా సాగుతున్న చర్చకు ఇప్పుడు అధికారిక లేఖ రూపంలో మరో ట్విస్ట్ వచ్చింది.ఇక తేల్చాల్సింది అధికారుల సర్వేనే!రాళ్లు పాతిపెట్టడం సులువు కావచ్చు.. కానీ ప్రభుత్వ భూమి హద్దులు మాత్రం పేపర్ మీదే కాదు.. అధికారుల సర్వేలో కూడా తేలాల్సిందే! ప్రభుత్వ భూములు లేదా రహదారుల ఆక్రమణలు రుజువైతే, ఏపీ ల్యాండ్ ఎన్‌క్రోచ్‌మెంట్ యాక్ట్ ప్రకారం ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేసి కట్టడాలను తొలగిస్తారు.ఆక్రమణలకు గురైన ప్రాంతాన్ని అధికారులు పరిశీలించి, రోడ్డు మార్జిన్ హద్దులను గుర్తించే పని చేపట్టారు.ప్రభుత్వ మరియు ఆర్‌అండ్‌బీ స్థలాలను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు స్పష్టం చేశారు.రోడ్డు మార్జిన్‌లో వేసిన రాళ్లు, ఇతర అనధికార ఏర్పాట్లను తక్షణమే తొలగించాలని సంబంధిత వ్యక్తులకు ఆదేశాలు జారీ చేశారు.



నమ్మనొళ్లే..ముంచేస్తున్నారే

విజయవాడ,: ప్రజాస్వామ్య రాజకీయాల్లో విధానపరమైన సిద్ధాంతాలతో ప్రత్యర్థులు ఉండటం సర్వసాధారణం. కానీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాజకీయ జీవితాన్ని పరిశీలిస్తే.. ఆయనకు కేవలం బయటి పార్టీలతోనే కాదు, తన సొంత రక్తసంబంధీకులతోనూ తీవ్రమైన వ్యక్తిగత వైరం ఉండటం ఒక వింతైన, విషాదకరమైన పరిణామం. జగన్ రెడ్డి ఎదుగుదల వెనుక, ఆయన కష్టకాలంలో జైల్లో ఉన్నప్పుడు, అధికారం సాధించే వరకు నిస్వార్థంగా పోరాడిన వ్యక్తులే కాలక్రమంలో ఆయనకు బద్ధశత్రువులుగా మారిపోయారు. కన్నతల్లి విజయమ్మ, వేల కిలోమీటర్ల పాదయాత్ర చేసి పార్టీ జెండాను మోసిన సొంత చెల్లి షర్మిల, బాబాయ్ వివేకానందరెడ్డి కుటుంబం.. చివరకు నాలుగు దశాబ్దాలుగా వైఎస్ కుటుంబానికి ఆర్థిక, రాజకీయ మూలస్తంభంగా నిలిచి పార్టీలో నంబర్-2గా చక్రం తిప్పిన రైట్ హ్యాండ్ విజయసాయిరెడ్డి సైతం నేడు జగన్‌కు ఎదురుతిరిగి సొంత దుకాణం పెట్టుకునే స్థాయికి చేరారంటే సమస్య ఎక్కడుందనేది స్పష్టమవుతోంది.ఈ విపరిణామాలకు ప్రధాన కారణం జగన్ వ్యక్తిత్వంలోని అపరిమితమైన స్వార్థం, ఏకపక్ష అహంభావ ధోరణి అని రాజకీయ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. ఆయన రాజకీయాల్లో వ్యక్తులకంటూ ఇచ్చే విలువ సున్నా. కేవలం తన అధికార దాహం, ప్యాలెస్ ప్రయోజనాల కోసం ఎదుటివారిని వాడుకుని వదిలేసే సంస్కృతిని అనుసరించడమే ఇందుకు నిదర్శనం. తండ్రి వైఎస్ఆర్ సంపాదించిన ఆస్తులను నలుగురు మనవళ్లు, మనవరాళ్లకు సమంగా పంచాలని కన్నతల్లి విజయమ్మ బహిరంగ లేఖలు రాసినా, చెల్లి షర్మిల వీధుల్లో నిలబడి న్యాయం కోరినా.. చివరకు వారిపైనే ఎన్సీఎల్‌టీ కోర్టుల్లో కేసులు వేసి, సోషల్ మీడియా మూకలతో నీచమైన విమర్శలు చేయించిన ఘనత జగన్‌కే దక్కుతుంది. తన కుటుంబ మహిళలకే కనీస న్యాయం, గౌరవం ఇవ్వని ఒక నాయకుడు.. బయటి సమాజానికి, ప్రజాస్వామ్యానికి ఏమి న్యాయం చేస్తాడన్న ప్రశ్న ప్రజల హృదయాల్లో బలంగా నాటుకుపోయింది. కుటుంబసభ్యుల తర్వాత రాజకీయంగా జగన్‌కు అత్యంత నమ్మకస్తులైన నాయకుల జాబితాను చూసినా ఇదే వరుస కనిపిస్తుంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పెట్టినప్పటి నుంచి జగన్‌తో పాటు జైలు జీవితం గడిపి, ఢిల్లీ లాబీయింగ్ నడిపి, పార్టీ వ్యవస్థాపనలో కీలకపాత్ర పోషించిన విజయసాయిరెడ్డి సైతం నేడు పార్టీని వీడి కొత్త రాజకీయ ప్రత్యామ్నాయ శక్తిగా నిలబడాల్సి రావడం తాడేపల్లి నాయకత్వ డొల్లతనాన్ని బట్టబయలు చేస్తోంది. గతంలో పార్టీకి కొండంత అండగా నిలిచిన మేనమామలు, వివేకా కుమార్తె సునీత, బాలినేని శ్రీనివాసరెడ్డి, రఘురామకృష్ణంరాజు వంటి ఎందరో కీలక నాయకులు జగన్ తీరుతో విసిగిపోయి బయటకు వచ్చారు. తనను ప్రశ్నించే అధికారం ఎవరికీ ఉండకూడదన్న ఒంటెద్దు పోకడ, ఎంతటి విధేయులనైనా అనుమానించే 'పారానోయియా' మనస్తత్వమే చుట్టూ ఉన్న ఆత్మీయులనందరినీ బద్ధ శత్రువులుగా మార్చేసింది.ఇంత జరుగుతున్నా, అధికారం కోల్పోయి పార్టీ అగాధంలో పడిపోయినా.. అందర్నీ నన్నే ఎందుకు వదిలేస్తున్నారు? నా లోపం ఎక్కడ ఉంది? అని జగన్ రెడ్డి ఒక్కసారైనా అంతర్మథనం చేసుకున్నారా అంటే లేదు అనేదే నిర్ద్వంద్వమైన సమాధానం. తప్పుల నుంచి నేర్చుకోవడం జగన్ నిఘంటువులోనే లేదు. ఎవరైనా విడిపోతే వారిపై కక్షసాధింపు చర్యలకు దిగడం, పెయిడ్ సోషల్ మీడియా ద్వారా వారి క్యారెక్టర్ అస్సాసినేషన్ చేయించడం, వారిని చంద్రబాబు కోవర్టులు గా ముద్రవేయడమే జగన్‌పరిష్కార మార్గం. తన స్వార్థం, అవినీతి కేసుల భయం, ప్యాలెస్ అహంకారం వల్లనే సొంత రక్తసంబంధీకులు కూడా తనను ఛీత్కరించుకుంటున్నారన్న నిజాన్ని అంగీకరించే మానసిక పరిపక్వత ఆయనకు లేకపోవడమే ఆయన వ్యక్తిత్వంలోని అసలైన లోపం.రాజకీయాల్లో నాయకుడికి ప్రజల మద్దతు ఎంత అవసరమో.. అంతర్గతంగా కుటుంబం,నమ్మకమైన మిత్రుల అండ అంతకంటే అవసరం. ఎన్టీఆర్, చంద్రబాబు, కేసీఆర్ వంటి ఎందరో సమకాలీన నాయకులను చూస్తే.. కుటుంబం ఒక రక్షణ కవచంలా వెన్నంటి నిలిచింది. కానీ జగన్ విషయంలో మాత్రం ఇంటిల్లిపాదీ రోడ్డెక్కి ఆయనకు వ్యతిరేకంగా పోరాడటం భారత రాజకీయ చరిత్రలోనే ఒక అరుదైన విషాదం. సొంత రక్తానికే విశ్వాసం చూపని నాయకుడిని.. ప్రజాక్షేత్రంలో నాయకులు, ఓటర్లు ఎలా నమ్ముతారన్నది అసలు ప్రశ్న. ఆత్మపరిశీలన చేసుకోకుండా, అందరినీ శత్రువులుగా మార్చుకుంటూ పోతున్న ఈ వికృత వైఖరే చివరకు జగన్ మోహన్ రెడ్డిని రాజకీయంగా ఒంటరివాడిని చేసి, మూలన కూర్చోబెట్టడం ఖాయం.

పశ్చిమ బెంగాల్‌లో మరో ఎన్‌కౌంటర్..

- పశ్చిమ బెంగాల్‌లోని బీర్‌భూమ్ జిల్లాలో ఘటన
- ఆయుధం రికవరీ చేస్తుండగా పోలీసులపై కాల్పులు
- ఆత్మరక్షణ కోసమే కాల్పులు జరిపామన్న పోలీసులు
- నేరగాళ్లకు రాష్ట్రంలో స్థానం లేదన్న సీఎం సువేందు అధికారి



పశ్చిమ బెంగాల్ : పశ్చిమ బెంగాల్‌లోని శాంతినికేతన్‌లో ఓ పోలీస్ కానిస్టేబుల్‌పై కాల్పులు జరిపిన కేసులో నిందితుడిగా ఉన్న హిస్టరీ షీటర్, పోలీసులతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హతమయ్యాడు. బీర్‌భూమ్ జిల్లా నానూర్‌లోని ఓ ఇటుక బట్టీ వద్ద ఆదివారం ఈ ఘటన చోటుచేసుకున్నట్లు సీనియర్ పోలీస్ అధికారి ఒకరు తెలిపారు. రతన్ షేక్ అనే హిస్టరీ షీటర్‌ను అరెస్ట్ చేసేందుకు నవంబర్ 13న శాంతినికేతన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లాయిక్ బజార్ వద్ద పోలీసులు ప్రయత్నించారు. ఈ క్రమంలో నిందితుడు పోలీసులపై కాల్పులు జరపగా, కానిస్టేబుల్ బిశ్వజిత్ దాస్ ఎడమ కాలికి తీవ్ర గాయమైంది. అనంతరం షేక్ అక్కడి నుంచి పరారయ్యాడు. గాయపడిన కానిస్టేబుల్‌ను మొదట బోల్‌పూర్ ఆసుపత్రికి, ఆ తర్వాత బర్ధమాన్ మెడికల్ కాలేజీకి తరలించారు. ఈ ఘటన తర్వాత పరారీలో ఉన్న రతన్ షేక్‌ను పోలీసులు ఆదివారం పక్కనే ఉన్న పుర్బా బర్ధమాన్ జిల్లాలోని నవాబ్‌హట్ ప్రాంతంలో అరెస్ట్ చేశారు. కానిస్టేబుల్‌పై కాల్పులకు ఉపయోగించిన ఆయుధాన్ని స్వాధీనం చేసుకునేందుకు అతడిని నానూర్‌లోని ఇటుక బట్టీ వద్దకు తీసుకెళ్లారు. అక్కడ దాచిపెట్టిన ఆయుధాన్ని బయటకు తీసిన షేక్, మరోసారి పోలీసులపై కాల్పులకు తెగబడ్డాడు. దీంతో పోలీసులు ఆత్మరక్షణ కోసం ఎదురుకాల్పులు జరపగా, షేక్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని నానూర్‌లోని ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. నానూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శాంత్ర గ్రామ నివాసి అయిన షేక్‌పై దొంగతనం, దోపిడీ, నార్కోటిక్స్ వంటి పదుల సంఖ్యలో కేసులు నమోదయ్యాయి. ఈ ఘటనపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి స్పందించారు. "పోలీసులపై ఎవరైనా కాల్పులు జరిపితే, వారికి పోలీసులు స్వీట్లు పంచాలా? రాష్ట్రంలో నేరగాళ్లకు స్థానం లేదు" అని ఆయన వ్యాఖ్యానించారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన గత ఆరు నెలల్లో రాష్ట్రంలో ఇది ఐదో పోలీస్ ఎన్‌కౌంటర్ కావడం గమనార్హం.

పాత పెన్షన్ కోసం పోరు..

నేడు సీపీఎస్ ఉద్యోగుల సామూహిక సెలవు

- రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో ధర్మ దీక్షలకు పిలుపు
- కాంగ్రెస్ ఎన్నికల హామీని గుర్తు చేస్తూ ఉద్యోగుల ఆందోళన
- 2.15 లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొనే అవకాశం



హైదరాబాద్: పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) పునరుద్ధరించాలనే డిమాండ్‌తో తెలంగాణలోని ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు మరోసారి పోరుబాట పట్టారు. ఇందులో భాగంగా నేడు మంగళవారం (17న) రాష్ట్రవ్యాప్తంగా సామూహిక సెలవు పాటించనున్నట్లు తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ యూనియన్ (టీజీసీపీఎస్ఈయూ) ప్రకటించింది. అన్ని జిల్లా కేంద్రాల్లోనూ 'ధర్మ దీక్షలు' చేపట్టనున్నట్లు తెలిపింది. యూనియన్ అధ్యక్షుడు స్థితప్రజ్ఞ మాట్లాడుతూ, 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పెన్షన్ విధానంపై ఇచ్చిన హామీకి మూడేళ్లు పూర్తయిన సందర్భంగా ఈ ఆందోళన చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2.60 లక్షల మంది సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఉండగా, అత్యవసర సేవల విభాగంలో పనిచేస్తున్న 45,000 మందికి మినహాయింపు ఇచ్చారు. మిగిలిన 2.15 లక్షల మంది ఈ కార్యక్రమంలో పాల్గొంటారని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే 1.50 లక్షల మందికి పైగా ఉద్యోగులు సామూహిక సెలవు కోసం దరఖాస్తు చేసుకున్నారని యూనియన్ వెల్లడించింది. ఈ డిమాండ్‌పై యూనియన్ ప్రధాన కార్యదర్శి కల్వరీ శ్రీకాంత్ నేతృత్వంలోని బృందం ఆదివారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాను కలిసి వినతిపత్రం సమర్పించింది. తమ జీతం నుంచి 11.5 శాతం సీపీఎస్‌కు జమ చేస్తున్నప్పటికీ, పదవీ విరమణ తర్వాత పెన్షన్, వైద్య భద్రతపై తీవ్ర అనిశ్చితి నెలకొందని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల తరహాలో తక్షణమే చర్యలు తీసుకోవాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన హామీని నిలబెట్టుకోవాలని వారు కోరారు. సీపీఎస్ ఉద్యోగుల సామూహిక సెలవుకు ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డితో పాటు పలు ఉపాధ్యాయ సంఘాలు మద్దతు ప్రకటించాయి. నల్గొండలో జరిగే ధర్మ దీక్షలో శ్రీపాల్ రెడ్డి పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఉద్యోగి, ఉపాధ్యాయుడు పాల్గొని విజయవంతం చేయాలని యూనియన్ పిలుపునిచ్చింది. ఈ ఆందోళన కారణంగా నవంబర్ 17న అత్యవసరం కాని ప్రభుత్వ సేవలకు అంతరాయం కలిగే అవకాశం ఉంది.

తోళ్ల పరిశ్రమ తెరిచేదెప్పుడు..?

ఉపాధి అవకాశాలు లభించేదిప్పుడు..!?
-ప్రజావాణి లో ఎమ్మార్వో, ఎంపీడీవో కి
వినతి పత్రం అందజేసిన తోళ్ల పరిశ్రమ సాధన సమితి..



మందమర్రి: యువతకు,జిల్లా నిరుద్యోగులు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతూ తోళ్ల పరిశ్రమ సాధన సమితి ఆధ్వర్యంలో సోమవారం రోజున ప్రజావాణి కార్యక్రమంలో మండల ఎమ్మార్వో సతీష్ కుమార్, ఎంపిడివో రాజేశ్వర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందమర్రి పట్టణంలో 2009 వ సంవత్సరంలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి, కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి చేతుల మీదుగా లెదర్ ఫ్యాక్టరీ ప్రారంభించినారు. ఉపాధి అవకాశాల కోసం ప్రారంభమైన ఈ తోళ్ళా పరిశ్రమకి ఆదిలోనే అడ్డంకులు ఏర్పడి సమస్యలకు నిలయంగా మారిందన్నారు. ఇప్పటి మంచిర్యాల జిల్లా లో 2003 వ సంవత్సరంలో దాదాపుగా 2000 మంది లెదర్ పనుల శిక్షణ పొంది ఉన్నారు. ఈ ఫ్యాక్టరీ ప్రారంభం అయితే ప్రత్యక్షంగా, పరోక్షంగా కొన్ని వెయ్యిల మందికి ఉపాధి లభించే అవకాశాలు ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రారంభించిన ఫ్యాక్టరీ యొక్క పనులు తిరిగి అదే ప్రభుత్వంలో ప్రారంభించి జిల్లా నిరుద్యోగులు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికి ఈ లెదర్ ఫ్యాక్టరీ కి చుట్టూ ప్రహరీగోడ లేకపోవడం వల్ల ఆకతాయిలకు, మందు బాబులకు అడ్డగా మారి చెట్లు మొలిచి భూమి కబ్జా లకు గురవుతుందని సాధన సమితి ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో సాధన సమితి నాయకులు సంగి సంతోష్, కొలుగూరి విజయ్ కుమార్, వేల్పుల రాజ్ కుమార్, నేరువట్ల రాజలింగు, దాసరి రాజనర్సు, రౌత్ ప్రేమ్ కుమార్, మేకల రమేష్ పాల్గొన్నారు.

ఆదివాసీల హక్కుల కోసం హైదరాబాద్‌లో సమరశంఖం?

డిసెంబర్ 9న లక్షలాది ఆదివాసీలతో ఛలో హైదరాబాద్
డోలీలు, విల్లంబులతో కదలిరావాలి..
హక్కుల సాధనకు ఐక్యంగా ఉద్యమించాలి
తుడుం దెబ్బ డివిజన్ ఉపాధ్యక్షులుగా
మనుబోతుల సురేష్ ఎన్నిక



వెంకటాపురం, నవంబర్ 16: ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం మరో భారీ పోరాటానికి తుడుం దెబ్బ సమరశంఖం పూరించింది. ఆదివాసీల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వ విధానాలను ఎండగట్టేందుకు డిసెంబర్ 9న హైదరాబాద్ రాజధాని నడిబొడ్డున లక్షలాది మంది ఆదివాసీలతో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తుడుం దెబ్బ జాతీయ ఉపాధ్యక్షుడు పొడెం బాబు పిలుపునిచ్చారు. ప్రతి ఆదివాసీ గూడెం నుంచి ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి ఉద్యమాన్ని విజయవంతం చేయాలని కోరారు. డిసెంబర్ 9న నిర్వహించనున్న ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను సోమవారం వెంకటాపురం మండల కేంద్రంలోని రహదారులు, భవనాల శాఖ అతిథి గృహ ఆవరణలో తుడుం దెబ్బ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పొడెం బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ఆదివాసీల హక్కులు, మనుగడ ప్రశ్నార్థకంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి పేరుతో ఆదివాసీల హక్కులను హరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ఏజెన్సీ ప్రాంతంలోని నీళ్లు, నిధులు, ఉద్యోగాలపై ఆదివాసీలకు దక్కాల్సిన హక్కులను మైదాన ప్రాంతాలకు మళ్లించే విధానాలను ప్రభుత్వం విడనాడాలని డిమాండ్ చేశారు. గత ఐదు దశాబ్దాలుగా ఎస్టీ రిజర్వేషన్ల అంశంలో ఆదివాసీలకు అన్యాయం జరుగుతోందని, జోనల్ విధానం పేరుతో ఏజెన్సీ ప్రాంత ఉద్యోగ అవకాశాలకు గండికొడుతున్నారని ఆరోపించారు. ఆదివాసీలపై జరుగుతున్న అటవీశాఖ దాడులను నిలిపివేయాలని, గోదావరి జలాల వాటాలో న్యాయం చేయాలని, సింగరేణి ఉద్యోగాల్లో ఆదివాసీలకు న్యాయమైన వాటా కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ రంగం, పేపర్ బోర్డు తదితర రంగాల్లో ఆదివాసీల హక్కులు, వాటాలపై ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ప్రకటించాలని కోరారు. ముఖ్యంగా 1/70 చట్టం, ఆదివాసీ హక్కుల పరిరక్షణకు సంబంధించిన చట్టాలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని మండిపడ్డారు. ఈ సమస్యలన్నింటిపై రాష్ట్ర రాజధానిలో ఆదివాసీల గళాన్ని వినిపించేందుకే ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలోని ప్రతి గ్రామం, ప్రతి గూడెంలో ఆదివాసీ ప్రజలను చైతన్యపరిచి డిసెంబర్ 9న నిర్వహించే బహిరంగ సభకు భారీ సంఖ్యలో తరలించాలని పిలుపునిచ్చారు. డోలీలు, విల్లంబులతో లక్షలాది మంది ఆదివాసీలు హైదరాబాద్‌కు చేరుకుని తమ ఐక్యతను, పోరాట పటిమను చాటాలని కోరారు. డివిజన్ ఉపాధ్యక్షులుగా మనుబోతుల సురేష్ ఎన్నిక ఛలో హైదరాబాద్ కరపత్రాల ఆవిష్కరణ అనంతరం తుడుం దెబ్బ డివిజన్ ఉపాధ్యక్షులుగా మనుబోతుల సురేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ ఉపాధ్యక్షుడు పొడెం బాబు తుడుం దెబ్బ కండువా కప్పి ఆయనను సంఘంలోకి ఆహ్వానించారు. ఆదివాసీ గ్రామాల్లో ప్రజలను చైతన్యపరుస్తూ ఆదివాసీ చట్టాల అమలు, హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేయాలని నూతనంగా ఎన్నికైన నాయకత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొప్పుల రవి, తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పులుషే బాలకృష్ణ, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రేగ గణేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం చంటి, వెంకటాపురం మండల అధ్యక్షుడు పూనెం శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు రేగ నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ విచ్చ సురేష్, ఆదివాసీ విద్యార్థి సంఘం మండల ప్రధాన కార్యదర్శి పాయం శశికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ పర్షిక అనిల్, కార్యవర్గ సభ్యులు మేకల మహేష్, బొచ్చ నరసింహమూర్తి, సబక రాజు తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి పెద్దపీట.. చర్లలో పథకాల జాతర

అర్హుల ఎదురుచూపులకు తెర.. 14,038 రేషన్ కార్డులు, 950 పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ

21 మంది ఆడ బిడ్డలకు కల్యాణలక్ష్మి కానుకలు.. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం: ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



చర్ల, నవంబర్ 16 :సంక్షేమ పథకాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. అర్హులైన పేదల జీవితాల్లో ఆర్థిక భరోసా నింపే లక్ష్యంతో చర్ల మండలంలో భారీ స్థాయిలో సంక్షేమ పథకాల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఒకేసారి వేలాది రేషన్ కార్డులు, వందలాది పెన్షన్ మంజూరు పత్రాలు, కల్యాణలక్ష్మి చెక్కులు అందజేయడంతో లబ్ధిదారుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలోని నందీశ్వరుని కళాభవన్‌లో మండల అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్షేమ పథకాల పంపిణీ కార్యక్రమానికి భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు, పెన్షన్ మంజూరు పత్రాలు, కల్యాణలక్ష్మి చెక్కులను ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 14,038 రేషన్ కార్డులు, 950 పెన్షన్ మంజూరు పత్రాలు, 21 కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ముఖ్యంగా పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న వృద్ధులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందడంతో వారి కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసింది. నెలవారీ పెన్షన్లు వారి జీవనానికి ఆర్థిక ఆసరాగా నిలవనున్నాయి. మరోవైపు రేషన్ కార్డుల ద్వారా పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పొందే అవకాశం కలగనుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు ప్రభుత్వ పథకాల ఫలాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. రేషన్ కార్డులు, పెన్షన్లు, కల్యాణలక్ష్మి వంటి పథకాలు పేద కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హత ఉండి ఇంకా ఏవైనా పథకాలు అందని వారు అధికారుల దృష్టికి తీసుకురావాలని, ప్రజలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందించడంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. చర్ల మండలంలో ఇంత పెద్ద సంఖ్యలో సంక్షేమ పథకాల మంజూరు పత్రాలు అందజేయడంపై లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యంగా పెన్షన్ మంజూరు పత్రాలు పొందిన వృద్ధులు, దివ్యాంగులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

కార్తీక మాసం ఆలయాల్లో శివుడు కు విశేష పూజలు

కామేపల్లి, నవంబర్16 : కార్తీకమాసం మొదటి సోమవారం సందర్భంగా స్థానిక శ్రీ గురు హరిహర మందిరంలో శివునికి విశేష పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని తులసికోట, నవగ్రహాల వద్ద దీపాలు వెలిగించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం శివునికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పంచామృత అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా మండలంలోని పలు ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. శివుని కృపకు పాత్రులు అయ్యారు. మొక్కులు తీర్చుకొని శివ నామస్మరణంతో ఆలయం మారుమోగిందని భక్తులు తెలిపారు.



ఎవరు చెప్పినా మేము మారం గాక మారం... మా స్టైలే అంతే..

- జిల్లా కలెక్టర్,ఎంపీడీవో ఆదేశాలు 'బేఖాతరు'..
- సీఎం ప్రజావాణికి కీలక శాఖల అధికారుల డుమ్మా!

కామేపల్లి, నవంబరు16: ఎవరు చెప్పినా మేము మారం గాక మారం... మా జిల్లాస్థాయి అధికారులు కావచ్చు... మండల స్థాయి అధికారులు కావచ్చు... మా స్టైలే అంతే... అన్న చందంగా తయారయింది మండలంలోని కీలక శాఖల అధికారుల వ్యవహారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'సీఎం ప్రజావాణి' ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించిన సీఎం ఈ కార్యక్రమాన్ని మండల స్థాయి అధికారులు అపహాస్యం చేస్తున్నారు. స్వయంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినా, గైర్హాజరైతే వేటు తప్పదని ఎంపీడీవో ధరావత్ సోమ్‌లాల్ కఠిన హెచ్చరికలు జారీ చేసినా మండలంలోని వివిధ శాఖల అధికారుల తీరులో ఏమాత్రం మార్పు రావడం లేదు. ?సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు ప్రారంభం కావాల్సిన ప్రజావాణికి 11 గంటలు దాటినా పలు కీలక శాఖల మండల స్థాయి అధికారులు హాజరు కాలేదు. జాబితాలో పేరున్న బాధ్యతాయుతమైన అధికారులు స్వయంగా హాజరై రిజిస్టర్‌లో సంతకాలు చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ, వాటిని తుంగలో తొక్కారు. ఈ సమావేశానికి వివిధ శాఖలకు చెందిన అధికారులు మొత్తం 24 మంది హాజరు కావలసి ఉండగా కేవలం 7 మంది అధికారులు మాత్రమే హాజరయ్యారు. పలు శాఖల అధికారులు గైరాజర్ అయ్యారు.వివిధ సమస్యలపై తమ గోడు వెల్లబోసుకుందామని ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చుకొని వచ్చిన అర్జీదారులు అధికారుల కోసం గంటల తరబడి వేచి చూశారు. దీంతో వారు ఖాళీ కుర్చీలను చూసి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు గైరాజర్ కావటం తో పాటు నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై మండిపడుతున్నారు.ప్రధాన శాఖలైన రెవిన్యూ, అగ్రికల్చర్, విద్యాశాఖ అధికారులు ఆలస్యంగా హాజరయ్యారు.వైద్య ఆరోగ్య శాఖ, పోలీస్ శాఖ, ఎక్సైజ్,ఆర్ అండ్ బి, ఐ టి డి ఏ హార్టికల్చర్, మత్స్య శాఖ అధికారులు అసలు అడ్రస్ లేరు.మరికొందరు అధికారులు ఈ సమావేశానికి తమ సొంత పనులు ముగించుకొని తీరిక చూసుకొని ఆలస్యంగా హాజరు కావటం తాము గ్రామాల్లో విజిట్ కు వెళ్ళామని అందుకే ఆలస్యం అయిందని చెప్పటం ఒక కోస మెరుపు ఇప్పుడు వరకు జరిగిన సీఎం ప్రజావాణి కార్యక్రమానికి అందరు మండల స్థాయి అధికారులు ఒక్కసారి కూడా సమావేశానికి హాజరైన దాఖలాలు లేవు. కొన్ని శాఖల అధికారులు వస్తే కొన్ని శాఖల అధికారులు అసలు అడ్రస్ ఉండటం లేదు. దీంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెట్టుకున్న ఉన్నత లక్ష్యం నీరు గారి పోతుంది జిల్లా ఉన్నతాధికారుల హెచ్చరిక లనే లెక్కచేయని ఈ 'దుమ్మా' అధికారులపై జిల్లా కలెక్టర్ ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి. అనే కోణంలో ప్రజలు ఎదురుచూస్తున్నారు.